ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -59 పేజీలు - 08 వెల - 06/-
బుధవారం 11 జూన్ 2025

# సుమోటోగా కేసు నమోదు

- అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు..
- జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం
- మూడు రోజుల్లోగా చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశం
- అమరావతి ఉద్యమంలో మహిళా రైతులది కీలక పాత్రన్న కమిషన్
- మీడియా కథనాల ఆధారంగా ఎన్‌సీడబ్ల్యూ చర్యలు



2లో

# ఉగ్రవాదం ప్రపంచ సమస్యే...

- : జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు
- అనేక ఉగ్రదాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయన్న కేంద్ర మంత్రి
- ఐరోపా పర్యటనలో భారత సంతతి ప్రజలతో విదేశాంగ మంత్రి జైశంకర్ సమావేశం
- కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా మార్చుకున్నాయన్న జైశంకర్



2లో

# పారిశ్రామిక ప్రగతికి టాస్క్‌ఫోర్స్..

## సీఎం చంద్రబాబు నేతృత్వంలో కీలక నిర్ణయం



- సీఎం చంద్రబాబు ఛైర్మన్, టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ కో-ఛైర్మన్
- 2047 నాటికి స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన ప్రధాన లక్ష్యం
- విశాఖలో టీసీఎస్ కేంద్రం, విమానయాన అభివృద్ధికి టాటాతో చర్చలు
- అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్
- రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి

అమరావతి, **జూన్ 10 రిపబ్లిక్ న్యూస్:-** ఽ ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అగ్రగామిగా నిలపడంతో పాటు, ఆర్థిక ప్రగతిని వేగవంతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు ఛైర్మన్‌గా, ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ కో-ఛైర్మన్‌గా ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. సభ్యులుగా సీఐఐ డీజీ చంద్రజీత్ బెనర్జీ, అపోలో ఆసుపత్రి వైస్ ఛైర్‌పర్సన్ ప్రీతారెడ్డి, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్ల, ప్రొఫెసర్ రాజ్‌రెడ్డి, సతీశ్ రెడ్డి, జీఎం రావు, ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రమణ్యన్, టీవీఎస్ మోటార్ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్, సీఎస్ విజయానంద్ ఉండనున్నారు. 'స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఆర్థికాభివృద్ధి టాస్క్‌ఫోర్స్'గా నామకరణం చేసిన ఈ బృందం.. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యూహరచన చేయనుంది. ఈ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు సంబంధించి సీఎం చంద్రబాబు గతేడాది ఆగస్టులో టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో భేటీ అనంతరం ప్రకటన చేశారు. 2027 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నది తమ ప్రభుత్వ దార్శనికత అని ఆయన అప్పుడు స్పష్టం చేశారు. మిగతా 2లో...

# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

## అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం

- ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ
- 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల
- కార్యక్రమంలో మాట్లాడిని కేంద్రమంత్రికిషన్ రెడ్డి



విజయవాడ, **జూన్ 10 రిపబ్లిక్ న్యూస్:-** మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ రాజకీయ పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, మిగతాది 2లో...

# ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ఫలితాలు విడుదల

- మే 3 నుంచి 9 వరకు జరిగిన పరీక్షలు
- నెల రోజుల్లోనే ఫలితాలను వెల్లడించిన ఏపీపీఎస్సీ
- నాలుగు వేల మందికి పైగా హాజరైన అభ్యర్థులు
- 1:2 నిష్పత్తిలో ఇంటర్వ్యూలకు ఎంపిక
- జూన్ 23 నుంచి 30 వరకు ఇంటర్వ్యూలు

2లో

# హామీల వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకే

- రాష్ట్రవ్యాప్తంగా 'సాక్షి' కార్యాలయాలపై దాడులు అప్రజాస్వామికం: జగన్
- కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్‌పై మాజీ సీఎం జగన్ ఆగ్రహం
- మహిళల గౌరవం పేరుతో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపణ



2లో

# జగన్ ప్రభుత్వంలో సొంత చెల్లికే గౌరవంలేదు

- 'సంకరజాతి' అంటూ సజ్జల చేసిన వ్యాఖ్యలపై షర్మిల ఫైర్
- అమరావతి మహిళలపై సజ్జల వ్యాఖ్యలను ఖండించిన షర్మిల
- సజ్జల ఒక మూరు?డిలా మాట్లాడారని తీవ్ర విమర్శ



అమరావతి, **జూన్ 10 రిపబ్లిక్ న్యూస్:-** ఽ వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతి మహిళల విషయంలో 'సంకరజాతి' అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలను ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. సజ్జల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడుతూ, మహిళలను కించపరిచేలా సజ్జల మాట్లాడటం ఆయన మూర?త్వానికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. వైసీపీ పదే పదే తప్పులు చేస్తోందని ఆమె ఆరోపించారు.

ఈ సందర్భంగా షర్మిల తనపై జరిగిన సోషల్ మీడియా దాడిని కూడా ప్రస్తావించారు. "సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా తీవ్రమైన దుష్ప్రచారం చేశారు. మిగతాది 2లో...

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

- మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
- చర్చనీయాంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్



2లో

# ఢిల్లీలో సీఎం రేవంత్ మంతనాలు

- మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై చర్చ
- ఎస్సీ వర్గీకరణ, బీసీ జనగణనపై భారీ సభలకు సన్నాహాలు
- మోదీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధిష్ఠానం సూచన



హైదరాబాద్ **జూన్ 10 రిపబ్లిక్ న్యూస్:-** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో సమావేశమయ్యారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఇటీవల పార్టీ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టే వారికి శాఖల కేటాయింపు అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు. కొందరు ప్రస్తుత మంత్రుల శాఖలలో కూడా మార్పులు ఉండవచ్చనే ప్రచారం జరుగుతోంది. దీనిపైనా, ఇతర కీలక అంశాలపైనా ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం. మిగతాది 2లో...

## జగన్ ప్రభుత్వంలో సొంత చెల్లికే గౌరవంలేదు

**(మొదటి పేజి తరువాయి)**

నేను వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తెనని, ఒక మహిళనని కూడా చూడకుండా నన్ను కించపరిచారు” అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ అందరినీ తన అక్కాచెల్లెళ్లుగా సంబోధిస్తారని, కానీ ఆయన సొంత చెల్లికే కనీస మర్యాద దక్కడం లేదని విమర్శించారు. అలాంటప్పుడు రాష్ట్రంలోని ఇతర మహిళలను ఆయన ఎలా గౌరవిస్తారని షర్మిల ప్రశ్నించారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీలోని కొందరు నేతల తీరుపై కూడా షర్మిల తన అసహనాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని ఒక మహాసముద్రంతో పోల్చిన ఆమె, అందులో మంచి వ్యక్తులతో పాటు కొంత చెత్త కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. “పార్టీ అభివృద్ధి పథంలో పయనిస్తుంటే, కొందరు దాన్ని కిందికి లాగే ప్రయత్నం చేస్తున్నారు. వారే పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడుతున్నారు” అని అన్నారు. పార్టీలో క్రమశిక్షణా కమిటీ ఉందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సొంత పార్టీపైనే దుష్ప్రచారం చేసే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని షర్మిల స్పష్టం చేశారు.

## సుమోటోగా కేసు నమోదు

**అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు.. జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం**

అమరావతి **జూన్ 10 రిపబ్లిక్ న్యూస్:-**

అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి ఛానెల్ డిబేట్ లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా పరిగణనలోకి తీసుకున్న కమిషన్, దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీని ఆదేశించింది. ఈ మేరకు ఎన్‌సీడబ్ల్యూ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు ఒక లేఖ రాశారు.అమరావతి ప్రాంతంలో ఉద్యమిస్తున్న మహిళలపై జర్నలిస్టు కృష్ణంరాజు అనుచితంగా మాట్లాడారంటూ వచ్చిన ఆరోపణలను జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా ఖండించింది. ఇటువంటి వ్యాఖ్యలు మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని కమిషన్ అభిప్రాయపడింది. అమరావతి ఉద్యమంలో మహిళా రైతులు ముందుండి కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా కమిషన్ గుర్తుచేసింది.ఈ వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించి వివిధ మీడియా మాధ్యమాల్లో ప్రసారమైన కథనాలను ఆధారంగా చేసుకుని, ఎన్‌సీడబ్ల్యూ ఈ అంశాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించినట్లు తెలుస్తోంది. జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యల విషయంలో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియజేస్తూ, మూడు రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర డీజీపీని కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ తన లేఖలో ఆదేశించారు. కృష్ణంరాజు అమరావతిని ‘వేశ్యల రాజధాని’ అని వ్యాఖ్యానించడం తీవ్ర ఆగ్రహావేశాలకు గురిచేసింది. దీనికి సంబంధించిన కేసులో సాక్షి టీవీ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్ట్ చేయడం తెలిసిందే.

## ఢిల్లీలో సీఎం రేవంత్ మంతనాలు

**(మొదటి పేజి తరువాయి)**

ఈ సమావేశంలో మంత్రివర్గ కూర్పుతో పాటు రాష్ట్రంలో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలపైనా విస్తృతమైన చర్చలు జరిగాయి. ముఖ్యంగా, రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన అంశాలపై రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ సభలకు సంబంధించిన తేదీలను త్వరగా ఖరారు చేయాలని, వాటికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు.

తెలంగాణలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు వంటి అంశాలపై కాంగ్రెస్ అధినాయకత్వం ముఖ్యమంత్రికి పలు సూచనలు చేసింది. ముఖ్యంగా, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, పాలనా వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దిశానిర్దేశం చేశారు.

## పారిశ్రామిక ప్రగతికి టాస్క్‌ఫోర్స్..

**(మొదటి పేజి తరువాయి)**

ఈ లక్ష్య సాధనలో భాగంగా 2024 నవంబరులో ఈ టాస్క్‌ఫోర్స్ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమిక లక్ష్యాలు, దృష్టి సారించాల్సిన కీలక రంగాలపై చర్చించారు. ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రముఖులు, వివిధ రంగాల నిపుణులతో కూడిన ఈ టాస్క్‌ఫోర్స్.. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి, ఆర్థిక ప్రగతిని పరుగులు పెట్టించడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తుంది.మౌలిక సదుపాయాల కల్పన, నవ పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)కు చేయూత, తయారీ రంగం అభివృద్ధి వంటి కీలక అంశాలపై ఈ టాస్క్‌ఫోర్స్ ప్రధానంగా దృష్టి సారిస్తుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అలాగే విశాఖలో టీసీఎస్ అభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పడానికి, ఎయిర్ ఇండియా, విస్తారా విమానయాన సంస్థల ద్వారా రాష్ట్రంలో విమాన సేవలను మెరుగుపరచడానికి టాటా గ్రూపుతో భాగస్వామ్యం కుదుర్చుకునే అంశాలను కూడా ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తోంది.

# ఉగ్రవాదం ప్రపంచ సమస్యే...

**: జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు**

ఉగ్రవాదాన్ని ప్రపంచ సమస్యగా పరిగణించాలని, కేవలం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశంగా చూడకూడదని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఐరోపా దేశాల పర్యటనలో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లలో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. చారిత్రకంగా చూస్తే, ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేక ఉగ్రవాద దాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయని ఆయన ఆరోపించారు.బెల్జియంలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ కూడా జైశంకర్‌తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, భారతదేశ పురోగతి, దేశ సంపదను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జైశంకర్ వివరించారు.పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం జరిగిన పరిణామాలపై మాట్లాడుతూ, “ఉగ్రవాదం అనేది ఫలానా దేశానిది, మీది కాదు, నాది కాదు అని అనుకోవద్దు. ఇది ఒక ప్రపంచ సమస్య” అని ఆయన అన్నారు. మీడియా కూడా కొన్నిసార్లు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని, భారత్-పాకిస్థాన్ సమస్యను ద్వైపాక్షిక అంశంగానో లేదా కశ్మీర్ సమస్యగానో చూపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.“వాస్తవానికి ఉగ్రవాద సమస్య ఇతర దేశాలకు భిన్నంగా ఉంటుంది. కొన్ని సంస్థలు ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తాయి. కానీ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా పెట్టుకుని నిర్వహిస్తున్నాయి” అని జైశంకర్ తీవ్రంగా విమర్శించారు. ఐరోపాలోని ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు.

“యూరప్‌లో కూడా ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయి. కానీ, దానిని రెండు దేశాల మధ్య అంశంగా ఎవరూ చూడరు. వారి పొరుగు దేశాల్లో ఏదీ ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా పెట్టుకోలేదు. ఇది ఏ రెండు దేశాలకు సంబంధించిన అంశమని నేను భావించడం లేదు. ఉగ్రవాదం కేవలం భారత్‌కు సంబంధించిన సమస్యే కాదు. గత 20-30 ఏళ్లుగా గమనిస్తే, చాలా ఉగ్రదాడుల మూలాల దర్యాప్తులు పాకిస్థాన్‌లోకి వచ్చి ఆగిపోతాయి” అని ఆయన వ్యాఖ్యానించారు.

**అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు**

అంతకుముందు ఫ్రాన్స్‌లో పర్యటించిన జైశంకర్, అమెరికాతో వాణిజ్యపరమైన అంశాలపై కీలక ప్రకటన చేశారు. అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై విధించిన టారిఫ్‌ల సస్పెన్షన్ గడువు ముగిసేలోపే ఆ దేశంతో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకుంటామని ఫ్రాన్స్‌కు చెందిన ‘లా ఫిగారో’ పత్రికకు వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 2న భారత్‌పై అమెరికా 26 శాతం టారిఫ్‌లు విధించగా, ఆ తర్వాత దానిని జులై 9 వరకు సస్పెండ్ చేసింది. వాస్తవానికి ఏప్రిల్ 2 నుంచే ద్వైపాక్షిక చర్చలు ప్రారంభించినట్లు జైశంకర్ తెలిపారు.

# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్ధ పాలన

**(మొదటి పేజి తరువాయి)**

నీతి నిజాయితీతో ఒక సమర్థవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగుతోందన్నారు.. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా ‘వన్ నేషన్ వన్ ట్యాక్స్‘ లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోడీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రయిక్ పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు- పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు. మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద 1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా.. 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా.. ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 26 ఆఐఐఃగూ ఆసుపత్రులు ఇప్పటికే పనిచేస్తుండగా, మరో 15 నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. బేటీ- బచావో - బేటీ- పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిలైట్‌ల ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోడీ ప్రభుత్వం సామాజికంగా, శాస్త్రీయంగా దేశాన్ని ముందుకు నడిపించిందని అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతూ.. 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోడీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు మంచి విజయాన్ని అందించారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశానికి సుపరిపాలన, ధృడమైన నాయకత్వంతో మంచి పాలన అందిస్తున్నారని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ కేవలం అభివృద్ధి చెందిన భారత దేశమే కాదు ప్రతి సామాజికవర్గం ఎదుగుదల సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలో దేశాన్ని పాలించగల సత్తా ఉందని ప్రజలు భావించి బీజేపీకి భారీ విజయాన్ని అందించారని చెప్పారు. సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్‌తో అన్ని లక్ష్యాలని ఛేదించాలనే ఉద్దేశంతో మోదీ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. దేశంలో అవినీతి రహిత పాలన ఉండాలని ప్రజలు భావించి బీజేపీని గెలిపిస్తున్నారని చెప్పుకొచ్చారు పురందేశ్వరి. ఆంధ్రరాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం రాక్షస పాలనతో ప్రజలని ఇబ్బందులకి గురి చేశారని పురందేశ్వరి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చాక అభివృద్ధి దిశలో పాలన కొనసాగుతోందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అందించటం అలాగే రాజధాని నిర్మాణం కోసం నిధులు కేటాయించారని పురందేశ్వరి పేర్కొన్నారు.

----------------

## హామీల వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకే

రాష్ట్రవ్యాప్తంగా సాక్షి మీడియా కార్యాలయాలపై వ్యవస్థీకృత దాడులు జరుగుతున్నాయని, ఇది అప్రజాస్వామికం అని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. ఇవి ప్రజాస్వామ్యంపై ఉద్దేశపూర్వకంగా, పథకం ప్రకారం జరుగుతున్న దాడులని ఆయన అభివర్ణించారు. సాక్షి టీవీ యాంకర్, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ ను జగన్ ఖండించారు. సోమవారం నాడు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేయగా, మంగళవారం గుంటూరులోని కోర్టు ఆయనకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. సాక్షి చానల్లో కొమ్మినేని వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఓ కార్యక్రమంలో అమరావతి ప్రాంత మహిళలపై కించపరిచేలా మాట్లాడారన్నది ఆయనపై ఉన్న ఆరోపణ. అయితే, కొమ్మినేని ఎప్పుడూ అనని మాటలను ముఖ్యమంత్రి చంద్రబాబు వక్రీకరించి, ఆయనపై తప్పుడు కేసు బనాయించి, అక్రమంగా అరెస్ట్ చేయించారని జగన్ ఆరోపించారు.“మహిళల గౌరవాన్ని కాపాడే నెపంతో, ముందస్తు ప్రణాళిక ప్రకారం టీడీపీ మూకలు పలు జిల్లాల్లోని సాక్షి యూనిట్ కార్యాలయాలను ధ్వంసం చేశాయి. ఇది మహిళల పట్ల ఆందోళనగా చిత్రీకరిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్య తప్ప మరొకటి కాదు” అని జగన్ ‘ఎక్స్’ వేదికగా పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు, ఆయన బావమరిది బాలకృష్ణ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఈ సందర్భంగా జగన్ ప్రస్తావిస్తూ, వారి నైతికతను ప్రశ్నించారు. “కోడలు అత్తగారిని కాకుండా భర్తనే ఇష్టపడుతుంది కదా అని మీరొకసారి అన్నారు. మీ బావమరిది అయితే అమ్మాయి కనిపిస్తే ముద్దయినా పెట్టాలి లేదా కడుపైనా చేయాలి అన్నారు. మహిళలను గౌరవించే విషయంలో ఇవి మీ ప్రమాణాలు!” అని జగన్ రాశారు. తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలు, బాలికలకు భద్రత, న్యాయం కల్పించడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని మాజీ సీఎం ఆరోపించారు. అనంతపురంలో అదృశ్యమై, ఆ తర్వాత దారుణంగా హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని తన్మయి కేసులో అధికారులు సత్వర చర్యలు తీసుకోలేదని ఆయన ఉదహరించారు. అలాగే, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలంలో 9వ తరగతి బాలికను 14 మంది ఆరు నెలలుగా బ్లాక్‌మెయిల్ చేసి అత్యాచారం చేసినా పోలీసులు ఆమె ఫిర్యాదుపై చర్యలు తీసుకోలేదని ఎత్తి చూపారు.“కేవలం ఏడాది టీడీపీ పాలనలో 188 మంది మహిళలు, బాలికలపై అత్యాచారాలు జరిగాయి, వారిలో 15 మంది హత్యకు గురయ్యారు. వేధింపులు, హింసకు సంబంధించిన వందలాది కేసులు శిక్ష పడకుండానే మిగిలిపోయాయి” అని జగన్ పేర్కొంటూ, ఇది శాంతిభద్రతల పూర్తి వైఫల్యమని అన్నారు.

టీడీపీ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, ప్రజా భద్రతను నాశనం చేసిందని కూడా ఆయన ఆరోపించారు. “ఓట్లు దక్కించుకోవడానికి ‘సూపర్ సిక్స్’, ‘సూపర్ సెవెన్’ వంటి బూటకపు హామీలిచ్చారు, కానీ అధికారంలోకి వచ్చాక ప్రతీ హామీని మోసం చేశారు. ప్రజలు ఇప్పుడు మిమ్మల్ని విఫలమైన, అవినీతిపరుడైన, అసమర్థ ముఖ్యమంత్రిగా చూస్తున్నారు” అని జగన్ విమర్శించారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి చంద్రబాబు ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు, మీడియా మానిప్యులేషన్‌ను ఉపయోగించి అబద్ధాలు ప్రచారం చేస్తూ, ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని జగన్ ఆరోపించారు. “చంద్రబాబు గారూ, మీ డైవర్షన్ పాలిటిక్స్ ఎప్పటికీ పనిచేయవు. ప్రజలు గమనిస్తున్నారు, వారు మిమ్మల్ని నిలదీస్తారు” అని ఆయన హెచ్చరించారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ఫలితాలు విడుదల

**జూన్ 10 రిపబ్లిక్ న్యూస్:-**

ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-1 సర్వీసుల భర్తీ ప్రక్రియలో కీలక ఘట్టం పూర్తయింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ఏడాది మే నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ మెయిన్స్ పరీక్షలను నిర్వహించగా, సుమారు నాలుగు వేలకు పైగా అభ్యర్థులు హాజరయ్యారు.

పరీక్షలు ముగిసిన నెల రోజుల వ్యవధిలోనే ఏపీపీఎస్సీ ఎటువంటి జాప్యం లేకుండా మూల్యాంకన ప్రక్రియను పూర్తి చేసి ఫలితాలను ప్రకటించడం గమనార్హం. ఎంపికైన అభ్యర్థుల జాబితాను కమిషన్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.

మెయిన్స్ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులను 1:2 నిష్పత్తిలో మౌఖిక పరీక్షలకు (ఇంటర్వ్యూలకు) ఎంపిక చేసినట్లు ఏపీపీఎస్సీ వర్గాలు తెలిపాయి. ఈ ఇంటర్వ్యూలను జూన్ 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కమిషన్ స్పష్టం చేసింది. ఇంటర్వ్యూలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, కాల్ లెటర్లను త్వరలోనే అభ్యర్థులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ప్రక్రియ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-1 స్థాయి పోస్టులను భర్తీ చేయనున్నారు. అభ్యర్థులు తదుపరి సమాచారం కోసం ఎప్పటికప్పుడు ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

**మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు**

**చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు**

**భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్**

హైదరాబాద్ **జూన్ 10 రిపబ్లిక్ న్యూస్:-** ఽకాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

## పాకెట్ పార్కు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**





**కర్నూల్ ప్రతినిధి జూన్ 10(రిపబ్లిక్ న్యూస్)** నగరంలోని ఆనంద్ థియేటర్ సమీపంలోని హంద్రీ నది ఒడ్డున డంప్ తొలగించి నిర్మిస్తున్న పాకెట్ పార్కు త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పాకెట్ పార్కు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు, హంద్రీ నది ఒడ్డున ఉన్న డంప్ తొలగించామని,ఆ స్థానం రూ.10 లక్షలతో పాకెట్ పార్కు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఫెన్సింగ్, గ్రావెల్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, పచ్చదనం పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాగా అంతకుముందు కమిషనర్.. వెంకటరమణ కాలనీ, అశోక్ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిష్కార పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, డిఈఈలు కృష్ణలత, గంగాధర్, టిఏఈలు మహేష్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు..

**పాల్గొన్న కేడీసీసీ చైర్మన్. విష్ణువర్ధన్ రెడ్డి.**



**కర్నూ లు ప్రతినిధి జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)** హీరో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను కర్నూలు లో ఘనంగా నిర్వహించారు. బసవతారక రామ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఎస్.వీ.ఆర్. లార్జ్ లో వందమంది రక్తదానం చేశారు. ఈకార్యక్రమాన్ని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి,కేడీసీసీ చైర్మన్ డీ. విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా భారీ కేక్ కట్ చేసి బాలయ్య బాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. బాలకృష్ణ స్ఫూర్తితో తలసీమియ వ్యాధిగ్రస్తుల కోసం బసవతారకరామ ట్రస్టు ఏర్పాటు చేసి ప్రతి నెల రక్తం అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. సేవా కార్యక్రమాలు చేస్తున్న యువకులను ఎమ్మెల్యే దస్తగిరి అభినందించారు. ఈకార్యక్రమం లో కోట్ల తిమ్మారెడ్డి, ఆర్య ప్రవీణ్, జావీద్,శివ, నరసింహ బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి దేవాలయంలో ఘనంగా బాలయ్య పుట్టినరోజు వేడుకలు



**కర్నూలు ప్రతినిధి జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)** హిందూ పురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ 65వ పుట్టిన రోజు వేడుకలను కర్నూలు లో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. తమ అభిమాన నటుడు జన్మదినం సందర్భంగా కల్లూరు లోని బీరప్ప స్వామి దేవాలయాంలో బాలయ్య అభిమానులు ప్రత్యేకంగ పూజలు చేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రస్తుతం హిట్ సినిమాలు సైతం పదిరోజులుకూడా ఆడడంలేదని అలాంటిది బాలయ్య బాబు నటించిన అన్ని సినిమాలు విజయవంతం ఆడడం గొప్ప విశయమని రామకృష్ణ తెలిపారు. ఆడంఖ 2 ట్రైయిలర్ ఎంతగానో బాగుందని ఖచ్చితంగా ఘనవిజయం సాధిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు రామకృష్ణ, బాలయ్య సీనియర్ అభిమాని రామకృష్ణ, బీరప్ప, రవి, వెంకట్రాముడు లోకరాజు, పరమేష్, బాలయ్య అభిమానులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి యోగా దివ్యౌషధం

**నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు**





**కర్నూలుప్రతినిధి జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)** :సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన దివ్య ఔషధమని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు తెలిపారు. మంగళవారం బిర్లా కాంపౌండ్‌లోని ఖానా-ఖజానా వద్ద 'స్ట్రీట్ యోగా' కార్యక్రమానికి ఆయన హాజరై, ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యంగా జీవించడానికి యోగాసనాలను నిత్యం ఆచరించాలన్నారు. ప్రజలకు యోగాపై మరింత అవగాహన కల్పించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. నగరంలో ప్రతి సచివాలయ పరిధిలో ఉచిత యోగ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నగర ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోచ్‌లు అవినాష్ శెట్టి, మునిస్వామి, అక్షర, తదితరులు పాల్గొన్నారు.

## పథకాలే లక్ష్యంగా ముందుకు సాగండి

**- జెడ్పి సీఈవో నాసర రెడ్డి, రాష్ట్ర యోగ సంఘం చైర్మెన్ లక్ష్మీ కాంత్ రెడ్డి**




**కర్నూలు ప్రతినిధి జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)** ప్రతి రోజు క్రమం తప్పకుండా యోగాసనాలు చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా అవుట్డోర్ స్టేడియం నందు రెండోవ రోజు జిల్లా స్థాయి యోగాసన పోటీలను రాష్ట్ర యోగా సంఘం చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి,రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాసర రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయి పోటీలలో విద్యార్థులు ప్రతిభ చూపి పథకాలే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలో పతాకాలు సాధించిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు.అనంతరం రాష్ట్ర యోగ సంఘం చైర్మెన్ లక్ష్మీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యోగా దినోత్సవ వేడుకలను పెద్ద సంఖ్యలో నిర్వహించడాన్ని అభినందిస్తున్నామన్నారు. ప్రజలందరికీ ఆరోగ్యం పంతులుగా చేసేందుకు దేశ ప్రధానమంత్రి చేస్తున్న కృషి వెలకట్టలేనిది అన్నారు. పోటీలకు న్యాయ నిర్ణీతలుగా డాక్టర్ పద్మావతి,కృప,ముని స్వామి,నివేదిత తదితరులు పాల్గొన్నారు.

### గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు బాల సంజీవిని

## పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసిన వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ.



**పాములపాడు జూన్ 10 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలోని 2వ అంగన్వాడి కేంద్రంలో, శ్రీరామ్ నగర్ కొట్టాలలోనీ చెంచు కాలనీ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మాత శిశు సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి వచ్చిన బాల సంజీవిని పౌష్టికాహార కిట్లను గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు శ్రీరామ్ నగర్ కొట్టాలలోని, చెంచు కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో, మరియు వేంపెంట గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, బాల సంజీవిని కిట్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ బాల సంజీవినిలో ఎండు ద్రాక్ష, వేరుశనగబుడ్డల చిక్కీలు, బెల్లం, ఖర్జూరపండ్లు, గుడ్లు, అటుకులు, రాగి పిండి, ఉంటాయన్నారు. వీటితోపాటు బియ్యం-3 కేజీలు, కందిబ్యాల్లు-1కేజీ,నూనె-500ఎమ్ ఎల్ వంటి పదార్థాలతో కూడిన సంపూర్ణ పోషక కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే ఈ మంచి ప్రోటీన్లతో కూడిన పౌష్టిక పదార్థాలను ఎప్పటికప్పుడు తిని మంచి ఆరోగ్యంగా ఉండాలన్నారు. అప్పుడే మహిళలకు రక్తహీనత రాకుండా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ అన్ని రకాల పోషక పదార్థాలను తిన్నప్పుడే మనిషికి రోగనిరోధశక్తి పెరిగి ఎటువంటి రోగాలు వచ్చిన కూడా తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 2వ అంగన్వాడి కేంద్రం వర్కర్ నాగమణి బాయి,ఎస్ ఆర్. నగర్ అంగన్వాడి కేంద్రం వర్కర్ వెంకటేశ్వరమ్మ, తదితర వర్కర్లు, హెల్పర్లు శాంత కుమారి, భాగ్యలక్ష్మి, చెంచు కాలనీ, ఎస్సీ కాలనీల గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్ నగరంలోని 32వ వార్డు లో ఉత్సాహంగా రజక వృత్తిదారుల గంగమ్మ పండుగ



**కర్నూలు ప్రతినిధి జూన్ 10(రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నగరంలో 32 వ వార్డు ముజఫర్ నగర్ గంగావతి నగర్ లో నివాసముండే రజక వృత్తిదారులు ప్రతి సంవత్సరం జూన్ మాసంలో గంగమ్మ పండుగను ఉత్సాహంగా జరుపుకోవడం జరుగుతుంది అందులో భాగంగానే ఈ సంవత్సరం ముజఫర్ నగర్ గంగావతి నగర్ షారుక్ నగర్ లో నివాసం ఉండే రజక వృత్తిదారులు గంగమ్మ ను ఇంటింటికి తిప్పి ఉత్సాభరితంగా ఆంద్రినది ఒడ్డున ఉన్న గంగమ్మ మాతకు వీధిలో పోయి ఊరేగింపుతో గంగమ్మ పూజను చేయడం జరిగింది నిత్యం నీళ్లలో ఉండి బట్టలను శుభ్రం చేసే సందర్భంలో ఆ గంగమ్మ తల్లి మాకి ఎల్లవేళలా ఆశీస్సులు ఉండాలని గంగమ్మ పూజని జరుపుకుంటామని స్థానిక రజక వృత్తిదారులు మరియు ఏపీ రజక వృత్తిదారుల సంఘం కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి గురుశేఖర్ న్యూ సిటీ కార్యదర్శి సి శేషాద్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్నప్పటికీ నేటికి కూడా ఎన్నికల ముందు రజక వృత్తిదారులకు ఇచ్చినటువంటి హామీలను అమలుపరచడంలో విఫలమైందని రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కార్పొరేషన్ కి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం ఉత్సవ విగ్రమ్మా ఉన్నదని అదేవిధంగా స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తవుతున్న నేటికీ కూడా అరటికులపై సాంఘిక బహిష్కరణలు దాడులు జరుగుతున్నాయి వీటిని అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ తరహాలో సామాజిక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా కర్నూల్ నగరం ముజఫర్ నగర్ ప్రాంతంలో మోడ్రన్ దోబీ ఘాటును ఏర్పాటు చేయాలని 50 సంవత్సరాలు నిండినటువంటి ప్రతి రజక వృత్తిదారునికిబ 5000 రూపాయల పెన్షన్ మంజూరు చేయాలని ఇంటి దగ్గరే వృత్తి చేసే వారందరికీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వాలని రజక కార్పొరేషన్ కి నిధులు కేటాయించి గతంలో చేసుకున్నటువంటి సొసైటీలకు బ్యాంకుతో నిమిత్తం లేకుండా రుణాలు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరడం తెలిపారు. రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు సి. రమణ నగర నాయకులు లక్ష్మన్న, దేవేంద్ర,స్థానిక రజక వృత్తిదారులు మహిళలు దర్గమ్మ .జయమ్మ. పుష్ప. లోకేశ్వరి. రేణుక. లక్ష్మి. పుష్పవతి. కావ్య. మనెమ్మ .శ్రీదేవి. వెంకటలక్ష్మి. ముజఫర్ నగర్ వార్డు నాయకులు శివ నాగరాజు మధు దేవేంద్ర శ్రీనివాసులు చిన్న పుల్లన్న స్థానిక రజక వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నారా వారి పాలనలో నరబలి జరుగుతుంది

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 10)** మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, హత్యాలను అరికట్టడంలో ఈ కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది.

కర్నూలు లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం నాయకురాలు మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వానికి మద్యం అమ్మకాలపై ఉన్న శ్రద్ధ మహిళల రక్షణ పై లేదని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కర్నూలు జిల్లా అధ్యక్షురాలు శశికళ విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో కర్నూలు పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేసి కూటమి ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోషల్ మీడియా




పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. చంద్రబాబు పాలనలో అత్యాచారాలు, హత్యలు జరిగాయని, చిన్న పిల్లల నుండి మహిళల వరకు రక్షణ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుందని ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు దర్శనం ఇస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించడం లేదన్నారు. ఇదే



వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉండి ఉంటే మహిళలకు పెద్దపీట వేసి సంక్షేమ పథకాలు అమలు చేసే వారని, దిశ యాప్ ద్వారా రక్షణ కల్పించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా మహిళలకు రక్షణ కల్పించాలని లేదంటే పెద్ద ఎత్తున ప్రజలు మహిళలు తిరగబడి కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు, మహిళలు పాల్గొన్నారు.

### వైఎస్సార్సీపీ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు గురురాజ రావును

## పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి దంపతులు

**మంత్రాలయం జూన్ 11(రిపబ్లిక్ న్యూస్):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం కూటమి ప్రభుత్వం అమలు పరచడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని,రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ప్రజలు తిప్పికొట్టడం ఖాయమని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు.ఆదివారం ఉదయం మంత్రాలయం మండలం మాలపల్లి నందు తెలుగుదేశం పార్టీకి చెందిన ఆర్ లక్ష్మయ్య వర్గీయుల దాడిలో గాయపడిన వైఎస్సార్సీపీ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మాలపల్లి యంకె గురురాజరావును, స్వామి నాన్న జగన్నాథ్ రావును మంగళవారం ఎమ్మిగనూరు నందు




ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి , సతీమణి/కాచాపురం సర్పంచ్ శ్రీమతి వై జయమ్మ పరామర్శించి,దాడి జరిగిన విషయాన్ని మరియు ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి గారు మాట్లాడుతూ,పార్టీ తరపున మరియు తమ కుటుంబం తరపున గురురాజరావు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి పరామర్శించిన వారిలో మంత్రాలయం మండల కన్వీనర్ బీమారెడ్డి,మండల నాయకులు బూదురు మల్లికార్జున రెడ్డి తదితరులు ఉన్నారు.

# రోగుల పై వైద్య సిబ్బంది నిర్లక్ష్యం

## సర్వజన ఆస్పత్రి జన సమూహంతో రద్దీ







**అనంతపురం, వైద్యం జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** జిల్లా నలమూలల నుంచి ఎంతో వేయా ప్రయాసాల కోర్చి అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అధిక సంఖ్యలో రోగులు వస్తుంటారు. అసలే సర్వజన ఆస్పత్రిలో కరోనా కేసులు రెండు నమోదు అయ్యాయి. ఈ తరుణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అల్ట్రా సౌండ్ గది దగ్గర జన సమూహం రద్దీగా ఉంది. అందులో భాగంగానే మంగళవారం ఉదయం రద్దీగా ఉన్న ప్రదేశం లో రోగులు మాస్కులు ధరించకుండా క్యూ లైన్ పద్ధతి పాటించకుండా ఉన్నారు. మహిళలు మాస్కు ధరించుకొని ఒకరికొకరు దూరం పాటించి క్యూలైన్ పద్ధతి పాటించాలి. అయితే పురుషులు కూడా మాస్కులు ధరించి క్యూలైన్ పద్ధతి పాటించాలి. అలా రోగులు మాస్కులు ధరించకుండా క్యూలైన్ పద్ధతి పాటించకుండా ఉండి ఒకరు ఒకరు తోసుకుంటున్నారు. జిల్లాలో రెండు కరోనా కేసులు నమోదైన విషయం తెలిసినా కూడా రోగులకు వైద్య సిబ్బంది సూచనలు తెలియజేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అసలే కరోనా భయం ఆపై అల్ట్రా సౌండ్ గది దగ్గర జన సమూహం వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో రోగులు బెంబేలెత్తుతున్నారు.

### పాత్రికేయుడు పై సిబ్బంది జులుం

సర్వజన ఆస్పత్రిలో రోగుల సమస్యలపై ఫోటోలు తీస్తున్న ప్రజా రిపబ్లిక్ ప్రతినిధి నాగేంద్ర పై అటెండర్ రమణ ఫోటోలు తీయవద్దు అంటూ దౌర్జన్యం చేస్తూ జులుం ప్రదర్శించాడు పాత్రికేయును నేను అంటూ ఐడి కార్డు చూపిస్తుంటే ఎవడైతే నాకేంటి సూపరిండెంట్ కు చెప్పకుండా ఫోటోలు ఎలా తీస్తావు అంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. దౌర్జన్యానికి పాల్పడిన అటెండర్ రమణ పై సూపరిండెంట్ కు పాత్రికేయులు ఫిర్యాదు చేయడం జరిగింది.

### విచారణ కమిటీ వేసి చర్య తీసుకుంటా - సూపరిండెంట్

రేడియాలజీ హెచ్ ఓ డి ,ఆర్ ఎం ఓ, ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్తో కమిటీ వేస్తామని 48 గంటల్లో రమణ మీద చర్యలు తీసుకుంటానన్నారు.

# అవాస్ యోజన కింద యూనిట్ కు పది లక్షలు ఇవ్వాలి

**చట్టంలోని నిబంధనలను కఠినంగా అమలు చేయాలి**

**దశాబ్దాలుగా వ్యవసాయ కార్మికులకు సాధికారత శూన్యం**

**పెండింగ్ లో ఉన్న ఉపాధిహామీ బకాయిలను చెల్లించాలి**

**బి కే యం యూ జాతీయ కార్యవర్గ సభ్యులు బి కేశవరెడ్డి**



**అనంతపురం, జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** అవాస్ యోజన కింద యూనిట్ కు పది లక్షలు రూపాయలు ఇవ్వాలని ఎస్సీ ఎస్టి అత్యాచారాల నిరోధక చట్టంలోని నిబంధనలను కఠినంగా అమలు చేయాలని బి కే యం యూ జాతీయ కార్యవర్గ సభ్యులు బి కేశవరెడ్డి అన్నారు. అనంత మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సమస్యలను పూర్తిగా పక్కన పెట్టిందన్నారు. అధికారంలోకి రాక మునుపు ఎన్నికలలో చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తానని వాగ్దానం చేయడం జరిగిందన్నారు. ఇంతవరకు ఏ ఒక్క హామీలు కూడా అమలుకు నోచుకోలేదన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులు, పేదల సమస్యలను పక్కన పెట్టారన్నారు. వ్యవసాయ కార్మికులు దేశ వ్యవసాయానికి, అభివృద్ధికి వెన్నెముక అన్నారు. దేశ ఆర్థిక అభివృద్ధికి వారి గొప్ప సహకారం ఉన్నప్పటికీ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క నిర్లక్ష్యం ధోరణి కారణంగా వారి జీవన పరిస్థితులు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. వ్యవసాయ కార్మికులకు సాధికారత కల్పించడానికి, దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నామన్నారు సమగ్ర కేంద్ర చట్టాన్ని అమలు చేసి వారి హక్కులకు భంగం కలగకుండా వారి ప్రయోజనాలను కాపాడాలన్నారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు జిల్లాల్లో వ్యవసాయ, ఇతర గ్రామీణ కార్మికుల రక్షణ కోసం చట్టబద్ధమైన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. భూమిలేని దళితులకు, వ్యవసాయ కార్మికులకు, గిరిజనులకు, సన్నకారు పేద రైతులకు ,కౌలు రైతుల రక్షణ, భూమిలేని కుటుంబాల వారందరికీ మిగులు భూములు, ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలన్నారు. పేదలకు నివసించడానికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ఐ ఎల్ ఓ యొక్క మంచి పని యొక్క చట్రంలో ఉపాధికి హామీ ఇవ్వాలంటే నిరంతర ఉపాధి, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, సామాజిక సంభాషణ. ఎంజైరేగా కింద 200 రోజుల పని, రోజువారీ వేతనం రోజుకు రూ. 700 రూపాయలు, చట్టం ప్రకారం అమలును నిర్ధారించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీలో పెండింగ్ లో ఉన్న బకాయిలను వడ్డీతో తక్షణమే చెల్లించాలన్నారు. 55 సంవత్సరాల వచ్చిన వ్యవసాయ కార్మికులందరికీ నెలకు రూ. 10 వేలు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలన్నారు. కేజీ నుండి పీజీ వరకు అందరికీ ఫీజు లేని నాణ్యమైన విద్యను అందించాలనీ డిమాండ్ చేశారు.

ఎస్సీ ఎస్టి (అత్యాచారాల నిరోధక) చట్టంలోని నిబంధనలను కఠినంగా అమలు చేయడం, వేగవంతమైన విచారణను నిర్ధారించడం, అన్ని జిల్లాల్లో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు తప్పనిసరి చేయాలన్నారు. దేశవ్యాప్తంగా కుల గణనను సాధారణ జనాభా గణనతో పాటు నిర్వహించాలన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తక్షణమే అమలు చేయాలని ఆర్డిఓ ద్వారా కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లామన్నారు. వాటినిపరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం విజ్ఞప్తి చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లికార్జున గౌడ్. కుల్లాయప్ప. రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు

# చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాన పనులు వేగవంతం చేయండి

## అవసరమైన పనులకు వెంటనే అంచనాలు సిద్ధం చేయండి -రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం, రాప్తాడు జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** నియోజకవర్గ పరిధిలోని చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాన పనులను వేగవంతం చేయాలని జలవనరుల శాఖ అధికారులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం, ధర్మవరం డివిజన్లకు సంబంధించిన జలవనరుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రపంచబ్యాంక్ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, చెరువుల మరమ్మతులు, పునర్నిర్మానం, పునరుద్దరణ కోసం అంచనాలు తయారు చేయడం వంటి వాటి గురించి చర్చించారు. ఈ సందర్భంగా చెరువుల పరిస్థితి గురించి అధికారులు ఎమ్మెల్యే సునీతకు వివరించారు. పేరూరు ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగంగా గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో మంజూరైన 22కోట్ల జైకా నిధులు వినియోగం, వివరాలు, బ్యాలెన్స్ 6కోట్ల నిధులు వినియోగం గురించి కూడా చర్చించారు. పేరూరు ప్రాజెక్ట్ గేట్ల మరమ్మత్తులకోసం మంజూరైన 1.21 కోట్ల నిధులు ఎంతవరకు వినియోగించారని ఆరా తీశారు. భారీ వర్షాలకు తెగిన కనగానపల్లి చెరువు నిర్మాణం, జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు డ్యాంకు సాగునీరు అందించే పరిటాల రవీంద్ర సాగునీటి కాలువ దుబ్బార్లపల్లి దగ్గర నుంచి నసనకోట చెరువుకు నీళ్లు ఇవ్వడానికి కాలువ త్రవ్వకం కోసం సర్వే నివేదిక వంటి వాటిపై కూడా ఆరా తీశారు. రామగిరి, కనగానపల్లి, రాప్తాడు మండలాలలో ప్రవహించే పండమేరు వాగుపై నెమలివరం దగ్గర, అవసరం ఉన్నచోట చెక్ డ్యాం లు నిర్మాణం గురించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నడిమి వంక పరిధిలో రక్షణ గోడ నిర్మాణం గురించి చర్చించారు. నియోజకవర్గంలోని 32 చిన్న నీటిపారుదల చెరువుల మరమ్మతులు, పునర్నిర్మానం, పునరుద్దరణ కోసం ఆర్.ఆర్.ఆర్. స్కీమ్ కింద 19 కోట్లతో ఎస్టిమెట్స్ పంపామని అధికారులు వివరించారు. 7.50 కోట్ల

ఏపీ ఎల్ ఎల్ ఏ టి పి నిధులనుంచి మంజూరైన గొందిరెడ్డిపల్లి , బొమ్మేపర్తి, కందుకూరు, మదిగుబ్బ, బి యాలేరు చెరువుల మరమ్మతులు గురించి చర్చించారు. వర్షాకాలం నేపథ్యంలో చెరువుల పటిష్టత గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలన్నారు. అవసరమైన వాటికి అంచనాలు సిద్ధం చేస్తే సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు చేపట్టేలా చేస్తామన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

**రైతుకూలీ సంఘం జిల్లా కోశాధికారి కామ్రేడ్ రాయుడు**



**అనంతపురం, కూడేరు జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** ఆడపిల్లలు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండిస్తున్నామని కూడేరు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి కామ్రేడ్ రాయుడు అన్నారు.

కూడేరు మండల కేంద్రంలో రాష్ట్రంలో దళిత ఆడకూతురుల పైన జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కలగల సర్కిల్ నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.దాదాపు గంటసేపు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉమ్మడి అనంతపురం జిల్లా రామగిరి మండలం పేరూరు పంచాయతిలోని ఏడు గుర్రాల పల్లిలో ఒక దళిత అమ్మాయిని 14 మంది కీచకులు రాక్షసులు గత కొన్ని నెలలుగా అమ్మాయిని బంధించి అత్యాచారం చేసి గర్భవతిని చేశారన్నారు. ఇలాంటి నరరూప రాక్షసులపైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారిపై కేసుల వరకే పరిమితం కాకుండా కఠినంగా శిక్షించి నడిరోడ్డులో ఉరితీయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మరో ఘటన మండలంలో బ్రాహ్మణపల్లి దగ్గర ఉన్నటువంటి మణిపాల్ స్కూల్ వెనకాల 18 ఏళ్ల యువతిని ప్రేమ పేరుతో వంచించి...ఆ అమ్మాయి ప్రేమించిన వాడితో పెళ్లి చేసుకోవాలని డిమాండ్ చేస్తుండడంతో నరేష్ అనే అబ్బాయి తన స్నేహితులతో మాయ మాటలు చెప్పి ఇంటి నుంచి బయటకు తీసుకువచ్చి అరవకుండా నోటి లోకి బీరు బాటల్లను పెట్టి తలపై బండరాయితో కొట్టి కిరాతకంగా హత్య చేశారన్నారు.ఇలాంటి దుర్ఘటన పైన రాష్ట్ర హెూం మంత్రి అనిత ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్న నరహంతకులను కఠినంగా శిక్షించాలని జిల్లా కోశాధికారి కామ్రేడ్ రాయుడు కోరారు. రాష్ట్రాల్లోనే అత్యంత రాజకీయ నాయకుడిగా పేరుపొందిన పరిటాల కుటుంబం ఏరియాలోనే ఇలాంటి సంఘటన జరిగినప్పటికీ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ , ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఈ దుర్ఘటపైన నోరు విప్పకపోవడం వెనుక అంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నామన్నారు. అనంతరం ఉరవకొండ నియోజకవర్గంలో ముప్పై సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న మంత్రి పయ్యావుల కేశవ్ ఇలా ఖాలో ఇంత దుర్మార్గమైన సంఘటన జరగడం అత్యంత అమానుష సంఘటనని జిల్లా కోశాధికారి కామ్రేడ్ రాయుడు మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరికట్టాలి.ఇలాంటి సంఘటనలు అరికట్టేంతవరకు పేద బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద మహిళలకు అఖిలభారత రైతుకూలీ సంఘం అండగా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సంస్కృతి సమైక్య మండల కార్యదర్శి కామ్రేడ్ రాజేష్, ప్రజలు , చిన్నారులు,కుడేరు మండలం కామ్రేడ్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించండి

## కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి



**అనంతపురం, జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** మెడికల్ కళాశాలలో పనిచేసే శానిటేషన్ కార్మికులకు మూడు నెలలు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి డిమాండ్ చేశారు, అనంతరం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మెడికల్ వర్కర్స్ యూనియన్( ఏ ఐ టి యూ సి ) ఆధ్వర్యంలో పనులు నిలుపుదల చేసి మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికులకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోతే కార్మికు కుటుంబాలు ఏ విధంగా జీవనోపాధి పొందుతాన్నారు.చాలీ చాలని వేతనాలతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. నెలల తరబడి వేతనాలు రాకపోయినా అధికారులు పట్టించుకో లేదన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వేతనం వేసిన తరువాత మెడికల్ కాలేజీలో 10 రోజులైన వేతనాలు అందజేయలేదన్నారు. అనేక మార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకుపోయినా పలితం లేదన్నారు. ఈ పీ ఎఫ్ సొమ్ము కట్టాల్సిన దాని కంటే చాలా తక్కువ కడుతున్నారన్నారు.ఈ పీ ఎఫ్ లో జరిగిన అవక తవకల్లో కాంట్రాక్టర్,అధికారులు పాత్ర ఉందని ఆరోపించారు.ఈ పీ ఎఫ్ సమస్యలు ఏళ్ళ తరబడి పరిష్కారానికి నోచుకోక పోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్మిక వాటాలో ఈ పీ ఎఫ్ఎంత జమవుతుందో ఎంత కటింగ్ అవుతుందో తెలియని దుస్థితిలో కార్మికులు ఉన్నానన్నారు. వేతనాలు లేక ఇంటి అద్దెలు, పిల్లల చదువుల ఫీజులు, పొదుపు సంఘాల అప్పులు చెల్లించలేక అప్పుల ఊబిలో కూరుకు పోయామన్నారు. అనంతరం పెండింగ్ బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యూ సి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,మెడికల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నాయకులు శోభా, ప్రశాంత్, పామీదా, లక్ష్మిదేవి, నారప్ప తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైఎస్సార్సీపీ మహిళా విభాగం నిరసనలు

## జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ





**అనంతపురం, జిల్లా పరిషత్ జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు రాజ్యంగా రచయిత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి వినతి పత్రం అందజేసి నివాళులర్పించారు.నల్ల బ్యాడ్జీలు ధరించి విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు.అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి జీవించే హక్కు కల్పించారని, కానీ రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు రోజు రోజుకు భద్రత కరువైందని, దీనికి కూటమి ప్రభుత్వం భాద్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏదైనా ప్రజా సంక్షేమం కోసం పాలన సాగించాలని, అలాంటిది ప్రస్తుతం రాష్ట్రంలో మహిళల రక్షణ అగమ్యగోచరంగా ఉందని, ఆడపిల్లల తల్లితండ్రులు పిల్లలను బయటకు పంపడానికి ఆలోచించే దుస్థితి ఏర్పడిందని దీనికి ప్రభుత్వం పూర్తి భాద్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు మంగమ్మ , నగర పాలక సంస్థ డిప్యూటి మేయరు వాసంతి సాహిత్య, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామరెడ్డి తాగునీటి పథకం అడ్డంకులు లేకుండా పనిచేయాలి

## కార్మికులు, కాంట్రాక్టర్లు, అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** శ్రీరామరెడ్డి తాగునీటి పథకం ఎలాంటి అడ్డంకులు లేకుండా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శ్రీరామరెడ్డి తాగునీటి పథకం అమలుకు సంబంధించి సంబంధిత కార్మికుల యూనియన్ నాయకులు, కాంట్రాక్టర్లు, ఆర్డబ్ల్యుఎస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీరామరెడ్డి తాగునీటి పథకం నడిచేందుకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు. కార్మికుల యూనియన్ నాయకులు దయచేసి పనికి వచ్చి తాగునీటి పథకంను పునఃప్రారంభం చేయాలన్నారు. తాగునీటి పథకంకు ఏది మంచిది అవుతుందో అది చేద్దామని, సమస్యలు అన్ని అర్థం అయ్యాయని, సమస్యకు శాశ్వత పరిష్కారం అవసరమన్నారు. కార్మికుల జీతం విడుదల చేయిస్తామని, దానిపై తాము శ్రమ పెడుతున్నామన్నారు. జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వం కూడా ప్రయత్నం చేస్తుందన్నారు. పథకం మాత్రం ఆగిపోకూడదని, అందుకు ఏం చేయాలో అది చేద్దామన్నారు. పిఎఫ్ కు సంబంధించి వెంటనే ఏం పేమెంట్ చేయగలుగుతారో అది చేయాలని ఆదేశించారు. గతంలో అధికారులతో, కార్మికులతో ఏర్పాటు చేసిన కమిటీని మళ్లీ ప్రారంభించాలన్నారు. కార్మికులు చెప్పిన సలహాలు, సూచనలు విన్నామని, ఖచ్చితంగా వాటి అమలుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కార్మికుల యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేసి జీతాలు చెల్లించాలని, పెండింగ్ పిఎఫ్ చెల్లించాలని కోరారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, ఈఈ మురళీధర్ రావు, డిఈ, సిఐటియు నాయకులు ఓబులు, సంబంధిత కార్మికులు, కాంట్రాక్టర్లు తడితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలు, మహిళల పై అత్యాచారాలు, దాడులకు పాల్పడితే ఎవ్వరినీ ఉపేక్షించం

## -రేంజ్ డీఐజీ డా.శెముషి ఐపిఎస్



**అనంతపురం, క్రైమ్ జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** చిన్నపిల్లలు, మహిళల పై అత్యాచారాలు, దాడులకు పాల్పడితే వారిని ఎవ్వరూ కాపాడలేరనీ రేంజ్ డీఐజీ డా.శెముషి ఐపిఎస్ అన్నారు.ఇటీవలి రోజులలో అనంతపురం రేంజ్ పరిధిలో మహిళలపై, చిన్నారులపై అత్యాచారాలు, దాడుల ఘటనలు పెరిగిపోతున్నాయని డీఐజీ డా. శెముషి, ఐపిఎస్ తీవ్రంగా ఖండించారు.ఇలాంటి పాశవిక ఘటనల్లో పాల్గొనేవారికి ప్రభుత్వ పథకాలు లేదా రాయితీలు ఇవ్వకుండా చూడాలని ప్రభుత్వం వద్దకు ప్రత్యేక సిఫారసు చేస్తామన్నారు.అనంతరం అత్యాచారం , దాడులు చేసే వ్యక్తులపై రౌడీషీట్లు తెరిచి, వారిని జిల్లా నుంచి స్థిరంగా వెలివేసేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇలాంటి నేరాల్లో పాల్గొనే వారిపై క్రిమినల్ కేసులు మాత్రమే కాకుండా, అవసరమైతే కౌన్సిలింగ్ కఠిన చర్యలు అమలు చేయడాన్ని కూడా ఉపేక్షించమన్నారు. కొంతమంది రౌడీషీటర్లు అమాయకులను బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. వారు ఎంత పెద్దవారైనా, ప్రభావవంతులైన వారైనా చట్టపరమైన చర్యలు తప్పక అమలు చేస్తామని స్పష్టం చేశారు.

# అమరావతి మహిళలను కించపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**వేశ్యల రాజధాని అనడం ఆడ జాతికే అవమానం**

**జర్నలిస్టు కృష్ణంరాజు, వ్యాఖ్యాత కేఎస్ఆర్ వ్యాఖ్యలపై మండిపడిన టిడిపి మహిళా నాయకురాల్లు**

**కర్నూల్లో టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో రోడ్డెక్కి నిరసన తెలిపిన మహిళలు**



**కర్నూల్లో ప్రతినిధి జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)** అమరావతి వేశ్యల రాజధాని అంటూ వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కృష్ణంరాజు, డిబేట్ నిర్వహించిన సాక్షి టివి ఛానల్ వ్యాఖ్యాత కొమ్మినేని శ్రీనివాసరావులపై కఠినమైన చర్యలు తీసుకోవాలంటూ కర్నూల్లో తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళలు రోడ్డెక్కి నిరసన తెలియజేశారు. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద నుండి కలెక్టరేట్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. మహిళల జోలికొస్తే ఊరుకోమని హెచ్చరించారు.

టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్ మాట్లాడుతూ వైసీపీ పేటీయం బ్యాచ్ మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుందన్నారు. ఇలాంటి పాలన గత ఐదేళ్లు చూసిన తర్వాతనే ప్రజలు వైసీపీని సాగనంపారని.. ఇప్పటికైనా వైఎస్ జగన్ బుద్ది తెచ్చుకోవాలని హితవుపలికారు. తల్లికి, చెల్లికి విలువ ఇవ్వని వ్యక్తికి మహిళల విలువ ఏం తెలుస్తుందని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి అమరావతి రైతులు 30 వేల ఎకరాలు త్యాగం చేస్తే ఆ మహిళలపై జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. కొమ్మినేనిని అరెస్టు చేసిన విధంగానే కృష్ణంరాజును కూడా వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. వై.ఎస్ భారతిరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే తాడెపల్లి ప్యాలెస్‌ను ముట్టడిస్తామన్నారు. అనంతరం వాల్మికి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవలక్ష్మి మాట్లాడుతూ సాక్షి మీడియా మహిళల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకే ఇదంతా జరుగుతోందన్నారు. వాళ్ల ఇంట్లో మహిళల గురించి ఎవ్వరూ, ఏ రోజూ ఇలాంటి వ్యాఖ్యలు చేయలేదని తెలిపారు. రాజధాని అంటే ఏంటో తెలియని పరిస్థితి అప్పట్లో ఉండేదని, చంద్రబాబు అమరావతిని రాజధాని చేస్తే చూస్తూ ఓర్వలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

టిడిపి నగర అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ జర్నలిస్టు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావుపై ఇప్పటికే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేశామన్నారు. అమరావతి దేవతల రాజధాని అని సీఎం చంద్రబాబు నాయుడు అంటుంటే.. వీళ్లు వేశ్యల రాజధాని అంటూ మాట్లాడటం దారుణమన్నారు. మహిళలు వీళ్లకు వేశ్యల్లాగా కనిపిస్తున్నారని మండిపడ్డారు. అమరావతి మహిళలను అవమానిస్తే ఆడ జాతిని అవమానించినట్లేనన్నారు. సాక్షి ఛానల్‌లో సిగ్గు లేకుండా మహిళలను కించపరుస్తూ మాట్లాడుతున్నారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పితీరాలన్నారు. నియోజకవర్గ అధ్యక్షురాలు మారుతీశర్మ మాట్లాడుతూ సాక్షి ఛానల్‌ను వెంటనే బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. భారతి రెడ్డి మహిళే కాబట్టి ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో మహిళల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. వీరిపై చర్యలు తీసుకోకపోతే నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రమణమ్మ, మాజీ కార్పొరేటర్లు, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా బదీలీల ప్రక్రియ చేపట్టిన జిల్లా ఎస్పీఅధిరాజ్ సింగ్ రాణా

**క్రమశిక్షణ ఎంతో ముఖ్యం.. ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలి**

**101 మందికి కౌన్సిలింగ్ ప్రక్రియ.**

**03 మంది ఏఎస్సైలకు, 07 మంది హెడ్ కానిస్టేబుళ్లకు 91 మంది కానిస్టేబుళ్ళకు బదిలీలు చేసిన జిల్లా ఎస్పీ**



**నంద్యాల క్రైం, జూన్ 10, (రిపబ్లిక్ న్యూస్):** బదీలీల ప్రక్రియలో భాగంగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పోలీసుసిబ్బందికి పారదర్శకంగా బదీలీలు చేపట్టామని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ఈ సంధర్బంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బదిలీల ప్రక్రియ కార్యక్రమం నిర్వహించారు. క్రమశిక్షణ ఎంతో ముఖ్యం, ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలీసుస్టేషన్ల ఖాళీలను చూపించి ఖాళీలకు అనుగుణంగా వారు కోరుకున్న స్ధానాలకు సిబ్బందిని బదిలీలు చేశారు. పారదర్శకత, నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని సీనియార్టీ ఆధారంగా సిబ్బంది కోరుకున్న చోటుకే స్థాన చలనం చేశారు. మొత్తం 101మందిలో ముగ్గురు ఏఎస్సైలకు, 07 మంది హెడ్ కానిస్టేబుళ్లకు,91 మంది కాని స్టేబుళ్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీసు స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తీ చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సెలింగ్ కు పిలిచారు. ముందుగా... ఒకే చోట ఐదేళ్లు పూర్తీ చేసుకున్న సీనియార్టీ జాబితాను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేశారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూయించారు. ఖాళీలకు అనుగుణంగా పోలీసుస్టేషన్లను ఎంపిక చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. పట్టణాలలో పని చేస్తున్న వారిని రూరల్ పోలీసు స్టేషన్లకు... రూరల్ ఏరియాలలో పని చేస్తున్న వారిని పట్టణ ప్రాంతాల పోలీసు స్టేషన్లకు బదిలీ చేశారు. స్పౌస్ ( భార్య, భర్తలు ఉద్యోగస్తులు ) , అనారోగ్యం తో ఉన్న పోలీసుసిబ్బందికి మినహాయింపు ఇచ్చి కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, డిపిఓ సూపరింటెండెంట్ ఖాదర్ , స్పెషల్ బ్రాంచ్ సిఐ 1 మోహన్ రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ సీఐ 2 సూర్య మౌళి,డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# డబుల్ ఇంజన్ తో ప్రగతి వైపు ఏపీ అడుగులు పడ్డాయి

**నిధులు పక్కదారి పట్టించి రాష్ట్రాన్ని నాశనం చేశారు -అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్**







**అనంతపురం, అర్బన్ జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్ ) :** డబుల్ ఇంజన్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. 11సంవత్సరాల భారతీయ జనతా పార్టీపై నగరంలోని ఒక ప్రైవేటు హోటల్లో వృత్తి నిపుణుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ తో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం తర్వాత ప్రజలు అన్ని ఆలోచించి ఎన్డీఏకి అధికారం ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఎన్నో వ్యవస్థలు విధ్వంసం అయ్యాయని గత ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని తీసుకోలేకపోయారన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధుల్ని వైసీపీ నాయకులు దారి మళ్లించారన్నారు. కానీ ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని డబుల్ ఇంజన్ సర్కార్ ఏడాది కాలంలోనే ఎంతో ప్రగతి సాధించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా 14 వేల 479 కోట్లు వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వంలో 82 కేంద్ర పథకాలు మళ్లీ పట్టాలెక్కా యన్నారు. రాష్ట్రంలో కొన్ని లక్షల మందికి లబ్ధి చేకూరుతోంది, తాగునీటి సౌకర్యం, రహదారులు, అభివృద్ధి పనులకు ఊతం వచ్చిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వెనుకబడిన వర్గాలకు, మహిళలకు, శిశువులకు, గర్భిణులకు ప్రయోజనం కల్పించడమే కాకుండా, గ్రామాలలో అనేక వసతుల కల్పనకూ కేంద్ర పథకాలు ఉపయోగపడేవన్నారు. గతంలో జగన్ సర్కారు ఆ పథకాల పేరుతో నిధులు తీసుకుని దారి మళ్లించేసిందన్నారు. ఆ పథకాలకు రాష్ట్రవాటా ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించిందన్నారు. ఈ పరిస్థితుల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మళ్లీ రాష్ట్రంలో అభివృద్ధి దిశగా నడుస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# పేదల సంక్షేమనికి ప్రత్యేకంగా కృషి చేస్తా

**మంత్రి గా బాధ్యతలు చేపట్టి నియోజక వర్గానికి తొలి సారి విచ్చేసిన :- అడ్లూరి**

**గణ స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**పత్తిపాక రోడ్ నుండి ధర్మారం వరకు ర్యాలీ**

**అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ధర్మపురి బయలుదేరారు**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా తన సొంత నియోజకవర్గమైన ధర్మపురికి చెందిన రాజకీయంగా జన్మనిచ్చిన ధర్మారం మండలంలో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు అంతరం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలను దళితులను, అట్టడపేర్కొన్నారు సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ మంత్రివర్గ విస్తరణ జరిగిందని, భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాగ జరగలేదని మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల దళితులను అట్టడుగు వర్గాలను గుర్తించి, మాదిగ సామాజిక వర్గం నుంచి తనకు , బలహీన వర్గాలనుంచి వాకిటి శ్రీహరి,మాల సామాజిక వర్గం నుంచి డాక్టర్ వివేక్ కు మంత్రిగా అవకాశం రావడం , దీనికి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాహుల్ గాంధీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు మరియు మంత్రులకు కృతజ్ఞతతో, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దయ, నియోజకవర్గ ప్రజల ఆశీస్సుల వల్ల తనకు మంత్రి పదవి లభించిందన్నారు. ఈ పదవి ద్వారా పేదల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయబోనని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు మద్దుల గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి ఎయంసి చైర్మన్ రూప్ల నాయక్ వైస్ చైర్మన్ లింగయ్య మాజీ ఎంపిటీసీ పాలకుర్తి రాజేశం రేణుక దేవి కాడే సూర్యనారయన బుర్ర రాములు చింతల ప్రదీప్ రెడ్డి కొత నరసిహులు దేవి జనార్దన్ ప్రదీప్ గౌడ్ కట్ట రమేష్ మెండే మహేందర్ మోటపలుకుల అశోక్ కంసాని ఎల్లయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు జనగామ తిరుపతి ఈదుల శ్రీనివాస్ గంధం మహిపాల్ సాయి వినీత్ చిరంజీవి పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఎలాంటి గొడవలు లేకుండా జరుపుకోండి





**మంత్రాలయం జూన్ 11(రిపబ్లిక్ న్యూస్):-**కోసిగి మండల ప్రజలు అందరూ నేడు జరిగే ఏరువాక పౌర్ణమి ని ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గొడవలు లేకుండా జరుపుకోవాలని కోసిగి మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఎలాంటి ఇబ్బందులు పడకుండా సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని చింతకుంట, పల్లెపాడు,డి.బెళగల్ గ్రామాలలో కోసిగి ఎస్ఐ హనుమంతు రెడ్డి మీటింగ్ లో మాట్లాడుతున్నావ్ ఎవరైనా తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.ఇందులో మరియు %HCs% మల్లికార్జున శ్రీనివాసులు నజీర్ %PCs% శ్రీనివాసులు, మునిస్వామి, అలాగే గ్రామ ప్రజలు హాజరైనారు.

# క్రీడా పోటీలను విజయవంతం చేయండి

**- ఆర్గనైజింగ్ కమిటీ కోఆర్డినేటర్ హర్షవర్ధన్.**




**కర్నూల్, ప్రతినిధి జూన్ 10(రిపబ్లిక్ న్యూస్)** 17 నుంచి 22వ తేదీ వరకు ఉమ్మడి జిల్లా సాయి అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను విజయవంతం చేయాలని కోఆర్డినేషన్ కమిటీ ప్రతినిధి సి. హర్షవర్ధన్ పిలుపునిచ్చారు .మంగళవారం స్థానిక కర్నూలు క్లబ్బులో ఏర్పాటుచేసిన ఒలంపిక్స్ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని క్రీడా సంఘ ప్రతినిధులు వారికి కేటాయించిన క్రీడా పోటీలను నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఆయా క్రీడంశాల్లో నిర్వహించే పోటీల వివరాలను వెల్లడించారు. నాగరత్నమయ్య ( ఆర్చరీ) ,హర్షవర్ధన్ (అథ్లెటిక్స్) ,సుధీర్ (హాకీ), సువర్ణ (హ్యాండ్ బాల్),శ్రీనివాసులు (ఫుట్బాల్)ప్రతాప్ (కరాటే) ,నబి సాహెబ్ (స్కై మార్షల్ ఆర్ట్స్) , వెంకటేశ్వర్లు(త్రైక్వాండో) ,సుంకన్న( కబడ్డీ),దాదాభాష ( బాస్కెట్బాల్),వేణుగోపాల్ (పవర్ లిఫ్టింగ్), షేక్షావలి పాప (వెయిట్ లిఫ్టింగ్) వాలీబాల్ (జాఫర్ మున్నా ,విజయ్ కుమార్ ( త్రో బాల్) రవికుమార్ (రైఫిల్ షూటింగ్) రాఘవేంద్ర ( సిలంబం ) , ప్రభాకర్ (యోగాసన) ,చంద్ర ( జూడో)ఈనెల 22వ తేదీన కర్నూల్ నగరంలో మెగా ఒలంపిక్ డే రన్ నిర్వహిస్తున్నట్లు సంఘం తీర్మానించినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, క్రీడా సంఘ ప్రతినిధులు గంగాధర్, నాగ రత్నమయ్య, ప్రవీణ్, ప్రభాకర్ , విజయ్ కుమార్, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రవికుమార్ చిన్న సుంకన్న, బాలాజీ, వంశీ, శకిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాములపాడు మోడల్ స్కూల్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రధానం చేసిన మంత్రి, కలెక్టర్: -వి.నాగ రవీంద్ర (ప్రిన్సిపాల్)



**పాములపాడు జూన్ 10 రిపబ్లిక్ న్యూస్:-** నంద్యాల పట్టణంలోని, చాబోలు రోడ్డులో ఉన్న ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో 10వ తరగతి పబ్లిక్ అత్యధిక మార్కులు సాధించిన పాములపాడు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూఖ్, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా లు షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రధానం చేశారని ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా పాములపాడు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి. నాగ రవీంద్ర మాట్లాడుతూ 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన పి.మల్లన్న, జె. యశస్విని, జి.హైమావతి, పి. భవాని లకు గతంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, ఇప్పుడు రాష్ట్ర న్యాయ %డ% మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎమ్ డి. ఫరూఖ్, మన జిల్లా కలెక్టర్–జి. రాజకుమారి గణియా బెస్ట్ స్టూడెంట్స్ గా షైనింగ్ స్టార్స్ అవార్డులు, సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అవార్డులు సాధించిన విద్యార్థులకు, పాఠశాల ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఇంకా మన పల్లెటూరి విద్యార్థులు మంచి ప్రతిభాపాటవాలు చూపి ఉన్న శిఖరాలకు అధిరోహించాలని ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర ఆకాంక్షించారు.

# ఇందిరా గాంధి నగర్ పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని పరిశీలించిన న్యాయమూర్తి





**కర్నూలు ప్రతినిధి జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్)** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి . ఇందిరా గాంధి నగర్ నందు గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించారు.అక్కడి వారిని అందించే భోజన వసతి సదుపాయలను గురించి తెలుసు కొన్నారు . వసతి గృహానికి సంబంధించిన రిజిస్టర్ తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని పట్టణ వసతి గృహ నిర్వాహకురాలి ని ఆదేశించారు. కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొనారు.

## మంత్రి అడ్లూరిని సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**ఎన్టీఆర్ చౌక్ వద్ద గణ స్వాగతం పలికిన బీసీ సంక్షేమ సంఘం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి కరీంనగర్ , జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసి, మంత్రి హోదాలో మొదటిసారి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి విచ్చేసిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఎన్టీఆర్ చౌక్ వద్ద గణ స్వాగతం పలికిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు అంతరం ధర్మపురి నియోజకవర్గానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలోబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు యాదవ సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు పద్మశాలి సంఘ నాయకులు ఎలిగేటి మల్లేశం మామిడిపెల్లి సంతోష్ ఆవుల మహేష్ మ్యాకల సంతోష్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ కాకాని నగర్,ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య కార్యాలయం నుంచి
# గాంధీ సెంటర్ వరకు కూటమి నేతల ర్యాలీ.




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)** ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య ఆదేశానుసారం కూటమి నేతలు ర్యాలీగా గాంధీ సెంటర్ కు చేరుకొని జగన్, వైయస్ భారతి, సజ్జల , కోమ్మినేని దిష్టిబొమ్మలు దగ్ధం.నందిగామలో టీడీపీ ఆందోళన వైయస్ జగన్, వైయస్ భారతి, సజ్జల , కోమ్మినేని దిష్టిబొమ్మలు దగ్ధం.కోమ్మినేని, కృష్ణంరాజు వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నందిగామలో ఆందోళన.జగన్,భారతి అమరావతి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, వివిధ హెూదాల కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురం పట్టణ కొప్పుల వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..
# విద్యార్థి చదువు కోసం రూ.8,000/- ఆర్థిక సహాయం



**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 10, (రిపబ్లిక్ న్యూస్)** పెద్దాపురం పట్టణ వా%ఎ%సి, వెలమ కుటుంబానికి చెందిన చీపురుపల్లి రాజు గారి కుమారుడు తేజ ఎడ్యుకేషన్ కోసం పాలిటెక్నిక్ ఒక సంవత్సరం ఫీజు కొరకు, పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని,ఆపన్న హస్తం అందించారు. ఈరోజు ఉదయం విద్యార్థి పేరు చీపురుపల్లి తేజ వీర వెంకట సాయి %ం/శీ% చీపురుపల్లి రాజు పాలిటెక్నిక్ సంవత్సరం "ఫీజు కోసం" పెద్దాపురం పట్టణ కొప్పుల వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..ప్రెసిడెంట్ శ్రీ పప్పుల బుజ్జి గారు ప్రధాన కార్యదర్శి శ్రీ యాళ్ళ వీరబాబు ట్రజరర్ అల్లు ప్రసాద్ గారి చేతుల మీదుగా రూ.8,000/- ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చీపురుపల్లి బాబురావు,వెలగల వెంకటరమణ, తైనాలశ్రీను మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.సంఘం సభ్యులు మాట్లాడుతూ బాగా చదువుకునే విద్యార్థులు కొరకు సంఘంలో ఉన్న అందరి సహకారంతో ఈ కార్యక్రమం ద్వారా వాళ్ళ భవిష్యత్తు బాగు పడాలని ఈ కార్యక్రమం ప్రారంభించాము అని తెలిపారు..ఎవరయినా చదువుకునే విద్యార్థుల కి సహాయం కోసం సంప్రదించమని కోరడం జరిగింది..

## ఎన్టీఆర్ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం లో పాల్గొన్న డాక్టర్ మొండితోక జగన్మోహనరావు.



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ డైవర్షన్ పొలిటిక్స్ లో భాగంగా కూటమి ప్రభుత్వం సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్టు చేసిందని పేర్కొన్నారు.కొమ్మినేని శ్రీనివాస్ మీద కేసు పెట్టడం దారుణం జర్నలిస్ట్ కృష్ణంరాజు మాట్లాడిన సమయంలోనే అతను ఆ వ్యాఖ్యలను ఖండించారుమహిళలను అవమానించటం దారుణం అని అప్పుడే చెప్పారు.కొమ్మినేని శ్రీనివాస్ పై పెట్టిన సెక్షన్లు ఆచర్యంగా ఉన్నాయి.రాజకీయ లబ్ధి కోసం దిగజారి వ్యవహరిస్తున్నారు.మహిళలపై జరుగుతున్న దాడులను అందరూ చూస్తున్నారు.రాజధాని మహిళలను అడ్డు పెట్టుకొని అనని మాటలను అంటగడుతున్నారు.జగన్ కుటుంబ సభ్యులు పై చెడుగా మాట్లాడటం తగదు.రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా పాలన చేస్తున్నారు.మహిళలపై దాడులు జరుగుతుంటే ఎందుకు స్పందించటం లేదు అని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశం లో ఎన్టీఆర్ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, నియోజకవర్గ ఇంచార్జి లు పాల్గొన్నారు.

# మనస్థాపంతో మహిళా మృతి

**అవుకు జూన్ 10 రిపబ్లిక్ న్యూస్**




మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న ఘటన అవుకులో చోటుచేసుకుంది. ఎస్ఐ రాజారెడ్డి తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని కుమ్మరిదిడ్డి వీధికి చెందిన కాటికాళ్ళ లక్ష్మీదేవి(56) అనే మహిళ కొద్దిరోజుల నుండి ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండేది అంతేకాక తమ ఇద్దరు కుమారులకు ఇంకా పెళ్లి కాలేదు అని గత కొద్దిరోజుల నుండి మనస్తపం చెందుతూ ఈనెల 9తేదీన రాత్రి 9:00 గంట సమయంలో పేట రంగును త్రాగింది. విషయం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు ఆమెను 108 అంబులెన్స్ లో అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక ఆమె మృతి చెందింది. కుమారుడు కాటికల్లా కరుణాకర్ ఫిర్యాదు మేరకు అవుకు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజారెడ్డి వెల్లడించారు.

## అమ్మవారికి ఘనంగా పల్లకి సహస్ర దీపా అలంకరణ సేవ





**బనగానపల్లె జూన్ 10 రిపబ్లిక్ న్యూస్** బనగానపల్లె మండలం నందవరం లో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి దేవస్థానం నందు ఈ రోజు పౌర్ణమిని పురస్కరించుకొని ఉదయం అమ్మవారి మూల మూర్తికి విశేష పూజలు నిర్వహించినారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తి కి విశేష అల%శీ%కరణ చేసి పల్లకీ సేవ మరియు సహస్ర దీపాలంకరణ సేవ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కార్యనిర్వహణాధికారి అండ్ జి.కామేశ్వరమ్మ మరియు గ్రామస్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఐ టి ఐ (క్రాఫ్ట్ మెన్ ట్రైనింగ్ స్కీం) పరిక్షలకు దరకాస్తుల స్వీకరణ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
ఐ టి ఐ (క్రాఫ్ట్ మెన్ ట్రైనింగ్ స్కీం) కింద జులై-2025 నెలలో జరగనున్న AITT పరిక్షలకు హాజరయ్యే అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ జారి చేసినట్లు పారిశ్రామిక శిక్షణా సంస్థ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

1. 2023-25 (2 సంవత్సరాల కోర్సులలో 2వ సంవత్సరం)
2. 2024-26 (2 సంవత్సరాల కోర్సులో మొదటి సంవత్సరం)
3. 2024-25 (ఒక సంవత్సరం/6 నెలల కోర్సు)

పైన తెలిపిన కోర్సులు చదువుతున్న అర్హత గల విద్యార్థులు పరిక్షలకు దరకాస్తు చేసుకోవచ్చని, దరకాస్తుల నమోదు ప్రక్రియ గడువు 26.06.2025 నుండి 03.07.2025 వరకు ఉంటుందని సంస్థ డైరెక్టర్ తెలిపారు.మరిన్ని వివరాల కొరకు ప్రభుత్వ మరియు ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ ను సంప్రదించవలసిందిగా తెలపడమైనది.

## మదనపల్లె జైలు సూపరింటెండెంట్ బదిలీ, సహెూద్యోగులు వీడ్కోలు



మదనపల్లె (రిపబ్లిక్ న్యూస్)జూన్ 10
మదనపల్లె స్పెషల్ సబ్ జైల్ సూపరింటెండెంట్ పనిచేస్తున్న రామకృష్ణ యాదవ్ బదిలీ అయ్యారు. రాష్ట్ర జైళ్ల శాఖ సోమవారం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఆయన తిరుపతి సబ్ జైలుకు బదిలీ అయ్యారు... ఆయన చేసిన సేవలు గురించి కొనియాడారు. ఆయన మా మధ్య నుండి వెళ్లిపోవడం మాకు బాధాకరమని,ఆయనతో పాటు పనిచేసిన ఉద్యోగులు శాలువా కప్పి సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి హాజరైన భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు అధ్యక్షులు పిటియం శివప్రసాద్ మరియు రిటైర్డ్ జైలర్ లక్ష్మీనారాయణ రామ్మూర్తి పోలీస్ తోటి ఉద్యోగస్తులు

## మదనపల్లి లో ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ భాషా



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్)జూన్ 10**
మదనపల్లి టమోటో మార్కెట్ అన్నా క్యాంటీన్ వద్ద బాలకృష్ణ ఫాన్స్ పట్టణ అధ్యక్షుడు ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ భాషా పాల్గొన్నారు.. పెద్ద ఎత్తున పాల్గొన్న అభిమానులు మధ్య కేక్ కోసి సందడి చేశారు.. బాలకృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష మీడియాతో మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ రాజకీయ రంగంతో పాటు సినీ రంగంలో తిరుగులేని నేతగా ఎదిగారని అన్నారు.. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిని స్థాపించి తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఎంతోమందికి సేవలు చేస్తున్నారని కొనియాడారు, బాలకృష్ణ జన్మదిన సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను అభినందించారు.. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, శ్రీనివాసులు నాయుడు, రెడ్డి రాయల్, నీలకంఠ, మోడం సిద్ధప్ప, బిల్డర్ రామకృష్ణ, మల్లికార్జున్ నాయుడు, డాన్స్ రెడ్డి, మెడికల్ షాపు రమేష్ రెడ్డి, రసూల్, గుప్తా మల్లికార్జున్ నాయుడు, ఆర్ఆర్ వీధి బాబా, నాదెండ్ల శివప్రసాద్, ఇంతియాజ్, నిమ్మనపల్లి సాజిద్, సంగం హరి, మైనార్టీ నాయకులు ఎస్ ఏ మస్తాన్ పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు....

# ఫలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషి

### ఐ ఐ ఎఫ్ టి నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు

### త్వరలోనే క్యాంపస్ ను అందుబాటులో తీసుకొస్తామని కేంద్ర మంత్రి హామీ



కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 10, (రిపబ్లిక్ న్యూస్ )కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక కృషితో యు. కొత్తపల్లి మండలం, పొన్నాడ వద్ద నిర్మాణంలో ఉన్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ క్యాంపస్ పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది. ప్రతిష్టాత్మక ఐ ఐ ఎఫ్ టి క్యాంపస్ 2022 అక్టోబర్ లో కాకినాడ జేఎన్టీయూ ప్రాంగణంలో భవనంలో తాత్కాలిక క్యాంపస్ ను అప్పటి కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయుష్ గోయల్ లు ప్రారంభించగా,అప్పటి రాష్ట్ర ప్రభుత్వం క్యాంపస్ శాశ్వత భవన నిర్మాణానికి యు.కొత్తపల్లి మండలం, పొన్నాడ వద్ద 25 ఎకరాల భూమిని కేటాయించింది. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ. 229.81 కోట్లు కాగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం నిధులు భరించేలా ఒప్పందంతో నిర్మాణానికి శ్రీకారం చుట్టారు, అయితే అప్పటి వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేయడంతో క్యాంపస్ నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. ఈ దశలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకుని క్యాంపస్ ను ఎట్టి పరిస్థితిలోనూ పూర్తి చేయలనే లక్ష్యంతో గత ఏడాది నవంబర్ 20న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు, కేంద్రమంత్రి పీయుష్ గోయల్ కు లేఖలు రాసి నిధులు మంజూరుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు, దీంతో పాటు ఎప్పటికప్పుడు ఢిల్లీ లో సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రతినిధులను స్వయంగా కలిసి ఒత్తిడి తేవడంతో స్పందించిన కేంద్ర ప్రభుత్వం తొలి విడతగా రూ. 25 కోట్లు నిధులు విడుదల చేసేందుకు అంగీకరించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వాటా నిధులతో పాటు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను సమీకరించి త్వరలోనే క్యాంపస్ శాశ్వత భవనాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## లింగాలపాడు గ్రామ ప్రాథమిక వైద్యశాల లో యోగ క్లాసులు నిర్వహించిన యోగ గురూజీ గాడిపర్తి సీతారామ్










**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
యోగాంధ్ర మాసం సందర్భంగా సన్నాహక యోగ శిక్షణ కార్యక్రమాల లో భాగంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 అందరూ యోగ చేసేందుకు వీలుగా సన్నాహక యోగ శిక్షణ కార్యక్రమాలలో భాగంగా యన్టీఆర్ జిల్లా నందిగామ మండలం లింగాలపాడు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్.గౌతమి మరియు ఇతర వైద్య సిబ్బంది కి మంగళవారం రోజున యోగా గురూజీ గాడిపర్తి సీతారామారావు యోగ క్లాసులు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యోగా గురుజి గాడిపర్తి సీతారామారావు మాట్లాడుతూ మన పూర్వీకులు మనకు ప్రసాదించిన గొప్ప వరం యోగ అని అన్నారు. యోగ భారతదేశ వారసత్వ సంపద అని అన్నారు. వ్యాయామలు, ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం నేర్పించడం జరిగింది. 20 మంది యోగ కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్. గౌతమి, నందిగామ మండలం యోగాంధ్ర కో - ఆర్డినేటర్లు డాక్టర్. కృష్ణ మోహన్, డాక్టర్. కవిత, యోగ గురూజీ గాడిపర్తి సీతారామారావు, ఇతర వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా కార్యక్రమాన్ని సమష్టి కృషితో, సమన్వయంతో విజయవంతం చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక యోగాంధ్ర-2025 లో భాగంగా ఈ నెల 11వ తేదీన బెరం పార్కు వద్ద యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగాతో ప్రపంచ రికార్డును సొంతం చేసుకునేలా మెగా ఈవెంట్ నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ బెరం పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున యోగా ఔత్సాహికులు హాజరుకానున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా భద్రత, ఇతర ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. బారికేడింగ్, సీటింగ్ తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, ప్రాంగణ అలంకరణ తదితరాలకు అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రతిఒక్కరూ సమన్వయంతో పని చేసినప్పుడే మెగా ఈవెంట్ ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతమవుతుందన్నారు. ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా కార్యక్రమంలో భాగస్వాములవుతాయని వివరించారు. అవసరమైనన్ని లైఫ్ జాకెట్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో తరుణ్ కాకాణి, ఆయుష్ అధికారులు డా. రామత్లేహి, డా. వి.రాణి, డా. రత్నప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు జరపాలి : సిపిఎం డిమాండ్

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
టిడిపి కూటమి ఏడాది పాలన పూర్తిగా వైఫల్యం.
కోట కళ్యాణ్ సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు.తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సంవత్సరం పాలన హామీలకే పరిమితమై ఆచరణలో పూర్తిగా విఫలమైనదని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్ విమర్శించారు. మంగళవారం రాత్రి నందిగామ సుందరయ్య భవనంలో సిపియం సమావేశంలో సందర్భంగా సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్ మాట్లాడుతూ.
రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనారని విమర్శించారు.
విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్నప్పటికీ తల్లికి వందనం పథకం నేటికీ ఆచరణకు నోచుకోలేదని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కూడా ప్రారంభించలేదని అన్నారు. మేము అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచబోమని చెప్పి విపరీతంగా పెంచేశారని అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే




పగలగొట్టడం అని చెప్పిన అధికార పార్టీ నాయకులు ఇప్పుడు గృహ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు బిగిచ్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.నందిగామ నియోజకవర్గంలో శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇంతవరకు ఒక్కటి కూడా నెరవేర్చలేదని పేర్కొన్నారు.
ముఖ్యంగా నందిగామలో శాశ్వత మంచినీటి పథకం ప్రజలకు తాగునీరు పూర్తిస్థాయిలో అందించడంలో వైఫల్యం అయ్యారని పేర్కొన్నారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణం ఆచరణలో పురోగతి లేదన్నారు.కార్మికులకు ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఎలాంటి ఆచరణ కాలేదని విమర్శించారు. వేదాద్రి ఎత్తిపోతల పథకం మరమత్తులకు నిధులు తీసుకువస్తే రైతాంగాన్ని ఆదుకుంటామన్నారు కానీ ఇంతవరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని రైతులు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నందిగామ వచ్చినప్పుడు వేదాద్రి స్కీం మరమ్మతులకు 18 కోట్ల కేటాయిస్తామని ఇచ్చిన హామీ పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు.నందిగామ నియోజవర్గంలో ప్రధాన రహదారులు గుంటలు పడి అధ్వానంగా ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం లేదన్నారు. జి ప్లస్ త్రీ ఇల్లు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు నేటికీ పరిష్కారం కాలేదు.దాములూరు పల్లంపల్లి గ్రామం మధ్య కట్టలేరుపై బ్రిడ్జి పూర్తి చేస్తామన్నారు దాని గురించి మాట్లాడే ఉసే లేదు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం కత్రీ వెంకటేశ్వరరావు గోపి నాయక్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలలి

## కోరుతూ ది 6/6/2025 నుండి 14 రోజుల తర్వాత ఏ రోజు నుండి అయినా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టుట గురించి సమ్మె నోటీసు ప్రకటన..

**నంద్యాల జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
సి.ఐ.టి.యూ.అనుబంధం నంద్యాల వారి ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య కార్మికులు నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి ని కలిసి తమ డిమాండ్లకు సంబందించిన పత్రాలను అందజేశారు వెంటనే తమ డిమాండ్లకు ను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కామీషనర్ నిరంజన్ రెడ్డి ని కోరారు.మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జి.ఓ. ఎం. ఎస్. నెం: 11, తేది:17-01-2012 ఆధారంగా కేటగిరీలు నిర్ణయించడం, 5. 21000/-, 5. 24500/- %Veritoor min% దాని క్రింది పేర్కొన్న జి.ఓల ప్రకారం జీతాలు పెంచి చెల్లించాలి.

(బి) జి.ఓ. ఆర్.టి. నెం: 1615, 2013లో పేర్కొన్న విధంగా మున్సిపల్ ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య కార్మికులకు పిఆర్ సి జీతాలు, కరువుభత్యం, ఐఆర్, ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్, నాన్ టెక్నికల్ జీతాలు అమలుచేయాలి.

(సి) 2018లో నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇచ్చిన వ్రాతపూర్వక ఒప్పందంలో 2019 జనవరి నుండి అమలు చేస్తామన్న సమాన పనికి సమాన వేతనం ఒప్పందాన్ని అమలు చేయాలి.

3) గత 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలైన రిటైర్మెంట్ టెనిఫిట్స్, ఎక్స్రేషియో పెంపు, దహన సంస్కారాలకు రు 20000/-లు, సంక్షేమపథకాలు అమలు జిఓలు జారీ చేయడం తో పాటు రిటైర్మెంట్ అయిన, చనిపోయిన అనారోగ్యం పాలైన వారి స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలి,గ్రాట్యుటీ చెల్లించాలి,ఆప్కాస్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి. పదవీ విరమణ వయస్సు 62 ఏళ్ళకు పెంచాలి,చట్టబద్ధమైన సెలవులు అమలు చెయ్యాలి,కిట్లు, భద్రతా సౌకర్యాలు సకాలంలో అందించాలి.

రాష్ట్రంలోని 123 మున్సిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర పంచాయతీలలో ఇంజనీరింగ్



సెక్షన్లోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న సుమారు 12,000 మంది కార్మికులు తమ పని నైపుణ్యానికి తగిన జీతాలు అందక పోవడంతో నిత్యం పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో కుటుంబాలు గడవక అర్థాకలితో బ్రతుకుతున్నారు. మున్సిపల్ పారిశుధ్యం కార్మికులు, పార్కులలో శానిటేషన్ పని చేసే కార్మికులకు రూ21000/-లు, మరియు చెత్త తరలించే వాహనాల డ్రైవర్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులకు రూ 24500/-లు జీతాలు చెల్లిస్తూ 2024 మార్చి 1వ తేదీ జి.ఓ. ఆర్.టి. నెం: 36 గత 16నెలలు నుండి అమలు అవుతున్నది. కానీ ఇంజనీరింగ్ కార్మికులకు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తీవ్ర అన్యాయం జరిగింది. నైపుణ్యంతో కూడిన విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు కేవలం రూ. 15,000/- (పిఎఫ్ ఈఎస్ఐఐ వాటాలు మినహాయిస్తే కేవలం రూ. 13,087/- మాత్రమే) లతో బ్రతకలేక తీవ్ర మానసిక వేదనతో అవస్థలు పడుతున్నారు. ఇంజనీరింగ్ కార్మికులు ప్రమాదకరమైన విధులు నిర్వహిస్తున్నారు. కనీసం వారికి రిస్క్ అలవెన్స్ చెల్లించాలని గత ఆరు సంవత్సరాలుగా ప్రభుత్వాలకు మొరపెట్టుకుంటున్నా ఫలితం లేకుండా పోయింది.ఇప్పటికైనా తమరు వెంటనే స్పందించి పైన విషయం 1,2 లలో పేర్కొన్న జి.ఓల ఆధారంగా ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంపుదల చేయడంతో పాటు విషయం 3 లో పేర్కొన్న డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నాము. లేనిపక్షంలో తమరికి సమ్మె నోటీసు అందిస్తున్న ది. 06-06-2025 నుండి 14 రోజులు తర్వాత ఏ రోజు నుండి అయినా సమ్మెలోకి వెళ్ళగలమని తెలియజేస్తూ తమరికి సమ్మె నోటీసు అందజేస్తున్నాము. ప్రజలకు, పర్యావరణానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేవిధంగా కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మెను నివారించాలని కోరుతున్నామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సి.ఐ.టి.యూ.అనుబంధం నంద్యాల వారి ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీలు,సీ.. ప్రసాదరావు ట్రెజరర్,ఈ.సీ. మెంబర్స్,బి.భాస్కరాచారి, జి. ఆధాము, ఎ. రామక్రిష్ణ, యం. క్రిష్ణయ్య, ఎ. బాలదుర్గన్న, కె. రాజు : సి. నరసింహ్మ, జి. నరసింహ్మ, పి.యం. నాగేశ్వరావు, యం. ఈశ్వరయ్య, బి.చిరంజీవి, సి. వినోద్, యల్. మహేశ్వర రెడ్డి, డి. లతీఫ్ ఉశేన్, జి. ఈశ్వరయ్య, యస్. మహబూబ్ బి.తదితరులు పాల్గొన్నారు.

# చామనపల్లి లో విద్యుత్ షాక్ తో భారీగా గొర్రెలు మృత్యువాత

**కాపారులకు తప్పిన ప్రమాదం -విద్యుత్ శాఖ నిర్లక్ష్యమె కారణం అంటున్న కాపారులు**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపెల్లి జిల్లాధర్మారం మండలంలోని చామనపల్లి గ్రామనికి చెందిన దాడి ఐలయ్య దాడి ఓదెలు నిట్టు మల్లయ్య భూమయ్య బైర రాయలింగు నిట్టు ముజ్జయ్య కొమ్మ లచ్చయ్య నిట్టు లచ్చయ్యల గొర్రెల కాపరుల కు చెందిన గొర్రెలు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించినట్లు గొర్రెల కాపర్లు తెలిపారు. అయితే మిగతా గొర్రెల మందను ఒర్రెలోకి వెళ్లకుండా కాపలాదారులు వాటిని మళ్లించడంతో వాటికి ప్రాణాపాయం తప్పింది. కాగా మరో 30 గొర్రెలు తీవ్ర స్వస్థతతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయని గొర్రెల కాపలాదారులు పేర్కొన్నారు. గొర్రెల మృతితో సుమారు రూ.6 లక్షల వరకు నష్టం వాటిల్లిందని గొర్రెల కాపర్లు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే మూగజీవాలు మరణించాయని వారు ఆరోపించారు. గొర్రెల మృతితో ఉపాధి కోల్పోయిన గొర్రెల కాపరుల కుటుంబ సభ్యులు.. మృత్యువాత పడిన మూగజీవాలను చూసి కన్నీరు మున్నీరయ్యారు. మరణించిన గొర్రెలకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని గొర్రెల కాపరులు డిమాండ్ చేశారు.సంఘటన స్థలానికి ధర్మారం ఎన్పీడీసీఎల్ ఏడీఈ విజయ్ గోపాల్ సింగ్, ధర్మారం ఏఈ ఎండీ ఖాసిం, ఆర్ ఐ -1 వరలక్ష్మి, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి ఉపాధ్యక్షుడు వేల్పుల నాగరాజు, గొర్రెల కాపరుల సొసైటీ మండల అధ్యక్షుడు జంగ మహేందర్ చేరుకున్నారు. ఎన్పీడీసీఎల్ తరఫున మృతి చెందిన మూగజీవాలకు పరిహారం అందించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆ శాఖ ఏడీఈ విజయ గోపాల్ సింగ్, ఏఈ ఖాసీం తెలిపారు మృతి చెందిన గొర్రెలకు ప్రభుత్వ పరంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆర్థిక సహాయం ఇప్పించాలని బాధితులు కోరారు ఇట్టి విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకుపోగా ప్రభుత్వపరంగా అర్థిక సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు బాధిత కుటుంబాలను గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్ పర్వాతలు యాదవ్ జంగ మహేందర్ యాదవ్ లు పరామర్శించారు , చైర్మన్ నిట్టు రాయాలింగు కొమ్మ లచ్చయ్య ఆవుల ఈదుల రాజేందర్ రెడ్డి గంగా రెడ్డి నాగరాజు యాదవ్ దాడి సదయ్య గొర్రెల కాపారులు పాల్గొన్నారు

# ప్రైవేటు విద్యా వ్యాపారులతో కుమ్మక్కైన విద్యాశాఖ అధికారులు

## పర్యవేక్షణ నిల్... కమిషన్లు ఫుల్

## పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎంఎండి రఫీ



**నంద్యాల జూన్ 10( రిపబ్లిక్ న్యూస్) :**
విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నూతన అడ్మిషన్ల ప్రక్రియ ముగించుకున్నా పరిశీలన చేయాల్సిన విద్యాశాఖ అధికారులు తమకేమీ తెలియనట్లుగా పట్టింపు లేని ధోరణితో మొద్దు నిద్ర పోతున్నారని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు.రఫీ అన్నారు.నంద్యాల పట్టణం లో పి డి యస్ యూ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం డి.రఫీ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ఏ ఒక్క ప్రైవేట్ విద్యాసంస్థపై అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారని దీని అంతర్యం ఏమిటో విద్యాశాఖ అధికారులే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆకాశాన్ని తాకే ఎత్తయిన భవనాలలో తరగతులు నిర్వహించడం, సురక్షిత మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం, గ్రౌండ్ సౌకర్యం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ లేకపోవడం, ఫ్రీ ప్రైమరీ కి పర్మిషన్ తీసుకొని హై స్కూల్స్ నడిపిస్తున్న వైనం,తరగతి గదులలో కనీసం వెలుతురు,గాలి లేకుండా చీకటి గదులలో తరగతులను కొనసాగించడం, అర్హతలు లేని ఉపాధ్యాయులను తక్కువ జీతభత్యాలకు నియమించుకోవడం లాంటి అసౌకర్యాలను విద్యార్థులకు కల్పించి లక్షల రూపాయలు డిమాండ్ చేసినా విద్యాశాఖ అధికారులు నోరు మెదపకుండా గప్ చుప్ సంబర బుడ్డి లాగ వ్యవహరించడం బాధాకరమని వారు అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడిన అధికారుల నిర్లక్ష్యం వైఖరి మూలంగా ప్రభుత్వ బడులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని విద్యాహక్కు చట్టం ప్రకారం నడుచుకోని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్లు సైతం స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు, సౌకర్యాలను పర్యవేక్షించి ప్రభుత్వానిబంధనలు పాటించని వారిపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో దశాలి వారిగా కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమం లో పిడి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు షైక్ షాహీద్,జిల్లా నాయకులు. మధు,వినోద్, కిరణ్,బాలాజీ,కిరణ్,నాయక్,వంశీ, తదితరులు పాల్గొన్నారు.



# ఆలయానికి మంచినీటి వాహనం బహుకరించిన పిఎస్ఆర్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయానికి భక్తుల తాగునీటి సౌకర్యార్థం మంచినీటి వాహనం ( ట్యాంకర్) ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు (పిఎస్ఆర్) తండ్రి స్వర్గీయ. హనుమంతరావు జ్ఞాపకార్థం బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ పండితులతో పాటు రా రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నూనె శ్రీనివాస్, జైన ఫ్యాక్స్ చైర్మన్ సౌల్ల నరేష్, రావు సుగ్రీవరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల తహసిల్దార్ గా అదనపు బాధ్యతలు చేపట్టిన రూరల్ తహసిల్దార్ పత్తి సత్య శ్రీనివాసులు..

**నంద్యాల..జూన్ 10(రిపబ్లిక్ న్యూస్)**
ప్రజా పాలన సౌలభ్యం కోసం ప్రభుత్వాలు తాము తీసుకునే నిర్ణయాలలో భాగంగా పట్టణ, పల్లెలలో ప్రజలందరికీ సమయాభావం తగ్గించే దిశగా ఉద్యోగ కార్యాలయాలను పట్టణ, గ్రామీణ విభాగాలుగా ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యార్థం,ఒకవైపు అధికారులకు మరోవైపు సామాన్య పట్టణ,గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అనుసంధానిస్తూ మెరుగైన సేవలను అందించే దిశగా అవకాశం కల్పిస్తుంది ప్రభుత్వం.అందులో భాగంగా నే నంద్యాల పట్టణ తాసిల్దార్ కార్యాలయం,గ్రామీణ (రూరల్) తాసిల్దార్ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారుల యంత్రాంగం సహాయంతో ఏర్పాటు చేశారు.ఇటీవల నంద్యాల తహసిల్దార్ గా విధులు నిర్వహించిన ప్రియదర్శిని నంద్యాల జిల్లా కలెక్టరేట్ కు మారడం చేత ప్రస్తుతం రూరల్ తాసిల్దార్ విధులు నిర్వహిస్తున్న పత్తి సత్య శ్రీనివాసులు అర్బన్ తహసిల్దార్ గా మంగళ వారం నుండి అదనపు బాధ్యతలు చేపట్టారు.



# మంత్రి అడ్లూరిని సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

## - రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసి, మంత్రి హోదాలో మొదటిసారి జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు న్యాయవాది జాజాల రమేష్ , బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుంటి గంగారం, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, జగిత్యాల మండల అధ్యక్షుడు బందెల మల్లయ్య,, ఎండపల్లి మండల అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్, బీసీ నాయకులు రాపర్తి వినోద్, గట్ల శ్రీనివాస్ బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది),యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించాలి

## - తహసిల్దార్ కు వినతి పత్రం

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం హుస్సేన్ నగర్ గ్రామ భూ సమస్యలన్ని భూభారతి ద్వారా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించి, గ్రామ ప్రజలకు తగు న్యాయం చేయాలని హుస్సేన్ నగర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ సయ్యద్ హైదర్ గ్రామస్తులతో కలిసి మల్లాపూర్ మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.



# మూడు రాష్ట్రాల కూడిన కుప్పం ఆంధ్ర రాష్ట్ర చెక్ పోస్ట్ లేని కారణంగా రాష్ట్ర ఖనిజ సంపాదన పక్క రాష్ట్రాలు దాటుతున్నాయి

**కుప్పం నియోజకవర్గం (రిపబ్లిక్ న్యూస్) జూన్ 10**
నూతనంగా మరల అధికారం కీ వచ్చిన తెలుగు దేశం పార్టీ గతం లో ప్రతిపక్ష హోదాలో ఉన్న సందర్భంలో కుప్పం నియోజకవర్గం మీదుగా అక్రమంగా వివిధ రకాలుగా బియ్యం మద్యం పేలుడు పదార్థాలు నల్ల మందు జిలీటన్ స్టిక్స్ క్యారీలకు వినియోగించే భారీ మందు గుండు గ్రానైట్ ఎర్రచందనం ఇసుక కలప అటవీ సంపదలు పశువులు ఇలా మరెన్నో స్మగ్లర్స్ పోలీస్ రెవిన్యూ అధికారుల కళ్లుగప్పి అక్రమ రవాణా దందా లు పలు మాఫియాలు యదేచ్ఛగా రాకపోకలు సాగించేవారు అయితే ఆనాడు తెలుగుదేశం పార్టీ అధికారం లో లేకపోవడంతో తనిఖీ చెక్ పోస్టులను ప్రభుత్వంచె నియమించలేక పోయింది కనుక గత్యంతరం లేక సమీపంలోని సరిహద్దు రాష్ట్రాల సిఎం ల సహాయం కోరేవారు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తి కావచ్చిన రాష్ట్ర సరిహద్దుల్లో వివిధ రకాల చెక్ పోస్టులు ఆవశ్యకత ను గాలి కొదిలేసిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి కారణం ఒ పార్టీ బడానాయడు చేపోస్టుల ఏర్పాటు కు అడ్డుపడుతున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి ఇక్కడ అయన మాటే వేద వాక్కు గా పైచేయిగా కనిపిస్తుంది చెక్ పోస్టులు లేని కారణం గా రాష్ట్ర ఖజానాకు కోట్లల్లో నష్టం వాటిల్లుతున్నాది

# జిల్లా దేశీయోత్పత్తిని వచ్చే ఏడాదికి 50.711 కోట్లకు పెంచేలా బ్యాంకర్లు సహకరించండి

**జిల్లాలో పశు సంపదను అభివృద్ధి చేసేలా ఋణాలు మంజూరు చేయండి**

**ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వాలి**

**కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు అందించండి**

**పిఎం సూర్య ఘర్ పథకం పై పెద్దఎత్తున అవగాహన కల్పించండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, ప్రతినిధి, జూన్, 10, రిపబ్లిక్ న్యూస్:-** జిల్లా దేశీయోత్పత్తి 2024-25 కు రూ.43,630 కోట్ల మేరకు సాధించడం జరిగిందని ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 కు రూ.50,711 కోట్ల మేరకు పెంచేలా బ్యాంకర్లు సహాయ సహకారాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పై జిల్లా కమ్యూలేటివ్ కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, ఎల్డిఎం రవీంద్ర కుమార్, పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి మురలీకృష్ణ, ఏపిఎస్పీడిసిఎల్ ఎస్ఈ సుధాకర్, జిల్లా నైపుణ్య శిక్షణ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, ఆర్బీఐ ప్రతినిధి రామకృష్ణ, లీడ్ బ్యాంకు రీజినల్ అధికారి పి.నరసింహా రావు, నాబార్డు డిడిఎం అన్ని బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి స్థూల దేశీయోత్పత్తిని పెంచడానికి రానున్న ఐదు సంవత్సరాల్లో చేయాల్సిన ప్రణాళికలు రూపొందించడంతో పాటు 2047 నాటికి ప్రతి సంవత్సరం 15 శాతం పెంచడం ద్వారా స్వర్ణాంధ్ర సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. జిల్లా దేశీయోత్పత్తిని 2024-25 కు రూ.43,630 కోట్ల మేరకు సాధించడం జరిగిందని ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 కు రూ.50,711 కోట్ల మేరకు పెంచేలా బ్యాంకర్లు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. అదే విధంగా జిల్లాలో ఎక్కువ శాతం తలసరి ఆదాయం ఉన్న మహానంది మండలం ఉందని అన్ని మండలాలు కూడా తలసరి ఆదాయం పెంచేలా కూడా తోడ్పాటును ఇవ్వాలన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో పశు సంపదను పెద్ద ఎత్తున పెంచడానికి ఒక పశువు ఉన్న వారికి రెండవది, రెండు ఉన్న వారికి మూడవది, మూడు పశువులు ఉన్న వారికి నాలుగు కొనుగోలు చేసేలా బ్యాంకర్లు చేయూత ఇవ్వడం ద్వారా జిల్లాలో పశుసంపద పెరిగే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పెద్ద ఎత్తున ఋణాలు మంజూరు చేయడం ద్వారా జిల్లా పారిశ్రామికపరంగా పురోగతి సాధించే అవకాశం ఉంటుందన్నారు. కౌలు రైతులకు పెద్దఎత్తున సిసిఆర్సి కార్డులు మంజూరు చేయడం ద్వారా వారికి ఋణ సదుపాయం ఇవ్వడంతో పాటు ఆర్థిక సహాయం అందజేసి అవకాశం ఉంటుందన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలైన పిఎం సూర్య ఘర్, పిఎం విశ్వకర్మ పథకాలకు బ్యాంకర్లు తప్పనిసరిగా చేయూతను అందజేయాలన్నారు. పిఎం సూర్య ఘర్ ఏర్పాటు చేసుకోవడానికి గాను బ్యాంకర్లు కూడా ఋణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో ఇప్పటి వరకు 485 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో వంద శాతం పిఎం సూర్య ఘర్ సోలార్ ఫలకాలు ఏర్పాటు చేయడానికి పాండురంగాపురం గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందుకు సదురు మండలానికి కేంద్ర ప్రభుత్వం నుండి కూడా కోటి రూపాయలు తోడ్పాటు అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా పిఎం విశ్వకర్మకు సంబంధించి సంబంధిత విభాగాల్లో అర్హత ఉన్న వారికి ఋణాలు మంజూరు చేయాలన్నారు.

మహానంది మండలంలో సుగంధ అరటి పండ్లు ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారని, అదే విధంగా ఇతర దేశాలకు ఎగుమతి చేసేలా నాబార్డుకు సాకారం అందజేయాలన్నారు. నల్లమల నన్నారి వేర్ల ద్వారా షర్బత్ ను చెంచు వారు శిక్షణ తీసుకొని ఉపాధి పొందుతున్నారని వారికి అవసరమైన చేయూతను ఇవ్వాలన్నారు.

అనంతరం 2025-26కు సంబంధించిన వార్షిక క్రెడిట్ ప్లాన్ ను బ్యాంకర్లతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## కొత్తూరు సుబ్బరాయునిలో మంగళవారం ప్రత్యేకంగా రాహు,కేతు పూజలు..!

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**



**ఎస్.కొత్తూరు.ప్రతినిధి, జూన్ 10. ప్రజా రిపబ్లిక్ న్యూస్ .** పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకటేష్ శర్మ, నాగ శేషఫణి శర్మ, కంపమల్ల శివ స్వామి శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, కావీటి లక్ష్మీ రమణ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఇక్కడ ప్రతి మంగళవారం ప్రత్యేకంగా రాహు కేతు పూజలు, సంతానం లేని వారు, కళ్యాణం కాని వారు, ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఉన్నవారు 108 ప్రదక్షిణాలు చేసి స్వామివారిని దర్శించుకుంటే వారి కోరికలు కచ్చితంగా నెరవేరుతాయని భక్తుల నమ్మకం. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

## మా కుమారుడు కనిపించడం లేదు



**మహానంది, జూన్ 10, (రిపబ్లిక్ న్యూస్)** మా కుమారుడు కనిపించడం లేదని మండలంలోని మసీదుపురం గ్రామానికి చెందిన దూదేకుల ఫకీరా అనే వ్యక్తి ఫిర్యాదు చేసినట్లు మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి మంగళవారం పేర్కొన్నారు. మాకు ఇద్దరు మగ సంతానం అని రెండవ కుమారుడైన 26 సంవత్సరాలు కలిగిన సర్దార్ గత రెండున్నర సంవత్సరాల క్రితం ఉద్యోగరీత్యా బెంగళూరు వెళుతున్నానని చెప్పి వెళ్లిపోయారని ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇంతవరకు ఆచూకీ లేదని తిరిగి ఇంటికి/ స్వస్థలానికి రాలేదని ఎలాంటి ఫోన్ కూడా పనిచేయడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## జిల్లా స్థాయి బాక్సింగ్ విజేతలకు అభినందన

**. సబ్ జూనియర్ బాక్సింగ్ జిల్లా స్థాయి చాంపియన్ షిప్ లో 11 పతకాలు సాధించిన నంద్యాల పట్టణ క్రీడాకారులు**

**క్రీడలలో నిరంతర సాధనే విజయ రహస్యం: డాక్టర్ రవి కృష్ణ.**

**నంద్యాల జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్) :** గత ఆదివారం కోవెలకుంట్లలో నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్ నిర్వహణలో జరిగిన సబ్ జూనియర్ జిల్లా స్థాయి బాక్సింగ్ టోర్నమెంట్లో నంద్యాల పట్టణానికి చెందిన 11 మంది బాలలు పతకాలు సాధించారు. పతకాలు సాధించిన బాలలు సర్దార్, షానవాజ్ ఖాన్ శిక్షణలో తర్ఫీదు పొందారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కర్నూలు ఉమ్మడి జిల్లా ఒలింపిక్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ విజేతలకు జ్ఞాపికలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నిరంతర సాధన క్రీడలలో



బాక్సింగ్ జిల్లా స్థాయి టోర్నమెంట్ లో విజేతలకు జ్ఞాపికలు అందించి అభినందించిన డాక్టర్ రవి కృష్ణ , లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్ తదితరులు.,

విజయానికి కీలకమన్నారు. సబ్ జూనియర్ జిల్లా స్థాయి విజేతలు రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో పతకాలు సాధించి నంద్యాల జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నంద్యాల జిల్లాలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మహబూబ్ బాషా, ఫయాజుద్దీన్ లకు బాక్సింగ్ క్రీడ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్,కోచ్ లు సర్దార్, షానవాజ్ ఖాన్, జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య, కళారాధన సంయుక్త కార్యదర్శి డి సి పి శర్మ, కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి పాల్గొన్నారు. పతకాలు సాధించిన బాలలు:మంజునాథ్ చిన్నలాలు గోల్డ్ మెడల్స్ సాధించగా, శశిధర్ రెడ్డి, తన్వీర్, ప్రణీత్, ప్రణతి సాయి సిల్వర్ మెడల్స్ సాధించారు. అజయ్ రాజు, నవనీత్, నవనీత్, మణికంఠ, మహీధర బ్రాంజ్ మెడల్స్ అందుకున్నారు.

## అధికారిక కార్యక్రమంగా కూటమి ఏడాది పాలన

**సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో వేడుకలు**

**12న వేడుకలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

అమరావతి, **జూన్ 10, (రిపబ్లిక్ న్యూస్)** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 12న గురువారం సాయంత్రం ఈ వేడుకలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, అఖిలభారత సర్వీసు అధికారులతో కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు- చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి.. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. దీనిపై కీలక ఉత్తర్వులు జారీ చేసింది ఏపీ సర్కార్.. రాష్ట్ర స్థాయి వేడుకగా కూటమి ఏడాది పాలన నిర్వహించాలని నిర్ణయించారు.. జూన్ 12వ తేదీన సాయంత్రం ఈ వేడుకలు నిర్వహించనున్నారు.. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆల్ ఇండియా ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వహించాలని స్పష్టం చేసింది.. దీనికి సంబంధించిన తగిన ఏర్పాట్లు- చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది కూటమి సర్కార్.. 'సుపరిపాలన.. స్వర్ణాంధ్రప్రదేశ్' పేరుతో రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహించనున్నారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు.. ఐఏఎస్ అధికారులు, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారని ఉత్తర్వుల్లో పేర్కొంది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి జూన్ 12 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీనిని ప్రభుత్వం ఒక వేడుకలా ఈ కార్యక్రమం నిర్వహించనుంది.. ఈ కార్యక్రమంలో సీఎం, డిప్యూటీ- సీఎం, మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారు.. ఎంపీలు.. కేంద్ర మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేకంగా ఈ సమావేశంలో వివరించనున్నారు.

## కొణిదెల గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నిధులతో రూ. 50 లక్షల ఆర్థిక సహాయం

**నిర్మాణ పనులు నాణ్యతతో నాలుగు నెలల్లో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

**నంద్యాల ప్రతినిధి, జూన్ 10, రిపబ్లిక్ న్యూస్:-** నందికొట్కూరు మండలంలో ఉన్న కొణిదెల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తన సొంత నిధుల నుంచి రూ. 50 లక్షల చెక్కును మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మంగళవారం నంద్యాల కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ చెక్కును జిల్లా రెవెన్యూ రెవెన్యూ అధికారి (డిఆర్ఓ), కలెక్టరేట్ పరిపాలన అధికారి (ఏఓ), సెక్షన్ సూపరింటెండెంట్ లకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ నిధులను గ్రామ అభివృద్ధి పనులకు వినియోగించాల్సిందిగా సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నందికొట్కూరు శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కోరిన మేరకు, తమ ఇంటి పేరు కలిగిన కొణిదెల గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించారు. స్వయంగా తన వ్యక్తిగత నిధుల నుంచి రూ. 50 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి, అందుకు అనుగుణంగా నిధులు



విడుదల చేశారు," అని పేర్కొన్నారు. అలాగే గ్రామానికి పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. గ్రామస్తుల అభ్యర్థనల ప్రకారం, ప్రస్తుతం గ్రామంలో ఉన్న 20, 60 కే ఎల్ ఓహెచ్ఆర్ (ఓవర్ హెడ్ రెజర్వాయిర్) ట్యాంకులు చాలా పాతవిగా ఉండటం, వాటి నిర్వహణ కష్టంగా మారటం వల్ల నీటి సమస్యలు తలెత్తుతున్నాయని నివేదికలు అందినట్లు ఆమె పేర్కొన్నారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు, సింగిల్ విలేజ్ స్కీమ్ క్రింద 90 కే ఎల్ సామర్థ్యం గల ఓహెచ్ఆర్ ట్యాంకు ఏర్పాటు చేయడమే కాకుండా, గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు రూపొందించబడ్డాయని కలెక్టర్ వివరించారు. ఇలాంటి అభివృద్ధి పనుల నాణ్యతా ప్రమాణాలను కాపాడుతూ, ఎలాంటి ఆటంకాలు లేకుండా నాలుగు నెలలలోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఇదే సందర్భంగా ఆమె ఇటీవల ఉమ్మడి కర్నూలు జిల్లా పూడిచెర్ల గ్రామంలో ఫారంపాండ్స్ నిర్మాణ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న తరువాత, నందికొట్కూరు ఎమ్మెల్యే వినతిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి తన సామాజిక బాధ్యతను చాటుతూ తన పుట్టిన ఇంటి పేరుతో ఉన్న గ్రామం అభివృద్ధికి ముందుకొచ్చారని, ఇది ఒక ప్రేరణాత్మక చర్యగా నిలిచే అవకాశముందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. డిఆర్ఓ రాము నాయక్, ఏఓ రవికుమార్, సెక్షన్ సూపర్డెంట్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నంలో ఫాప్సీ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 10)** విశాఖపట్నంలో ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ మరియు ఇండస్ట్రీస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తమ ఎన్డీఏ ప్రభుత్వం 11 నెలల్లో రూ.9.2 లక్షల కోట్ల పెట్టుబడులను ఏపీకి ఆకర్షించిందన్నారు. ఇది మామూలు విషయం కాదని.. గత ప్రభుత్వం




ఐదేళ్లలో సాధించలేని విజయమన్నారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం ఒక్క సంవత్సరంలోనే ఇంత భారీ మొత్తంలో పెట్టుబడులు తీసుకొచ్చిందంటే ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి ఉంటుందో ప్రజలందరూ ఒక్కసారి తెలుసుకోవాలన్నారు. ఈ పెట్టుబడులన్నీ గ్రౌండింగ్ అయ్యాక ఫలితాలు అందరికీ కనిపిస్తాయన్నారు. తమ ప్రభుత్వం పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని కలిగిస్తోందని తెలిపారు. సీబీఎన్ బ్రాండ్‌తో ఏపీని అభివృద్ధివైపు తీసుకెళు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్, సీఐఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్ దిన పత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

### ఒకే రోజున ముగ్గురు కాపు ప్రజా ప్రతినిధుల వారి చెంతనే

# పబ్బినీడి ఘన సత్కారం!!!



**కాకినాడ జిల్లా ప్రతినిధి**
**జూన్ 10, (రిపబ్లిక్ న్యూస్)**
ఒకే రోజున ముగ్గురు కాపు ప్రజా ప్రతినిధులను వారి చెంతనే ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల ఐక్య కాపునాడు వ్యవస్థాపక కన్వీనర్ శ్రీ పబ్బినీడి శ్రీ వెంకటేశ్వరరావు శాలువా,మేమెంటో తో ఘనంగా సత్కరించారు.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బండారు సత్యానందరావు ను వారి స్వగ్రామ మైన వాడపాలెం గ్రామంలో ఉదయకాలమున వారి స్వగృహంలోను, పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు శాసనసభ్యులు,జల వనరుల శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు ను పాలకొల్లులో మధ్యాహ్నకాలమున వారి క్యాంపు కార్యాలయంలోను, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శాసనసభ్యులు శ్రీ పులపర్తి రామాంజనేయులు ను భీమవరంలో సాయంకాల సమయమున వారి కార్యాలయం లో శాలువా మెమెంటో తో శ్రీ పప్పినీడి శ్రీ వెంకటేశ్వర రావు చేతుల మీదుగా ఘన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ పబ్బినీడి శ్రీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాపులంతా ఐక్యంగా ఉండాలని,కాపులు అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించాలని,రాజ్యాధికార దిశగా పయనించాలని కోరారు.రాష్ట్రంలో గెలుపొందిన కాపు ఎమ్మెల్యేలను,ఎంపీలను,ఎమ్మెల్సీలను,వివిధ సంస్థల చైర్మన్లను,కాపు ప్రముఖులను రాజకీయ పార్టీలకు అతీతంగా వారి వద్దకు స్వయంగా వెళ్లి కలిసి సన్మానిస్తున్నట్లు తెలిపారు.
నాయకులను సన్మానించడానికి పెద్ద పెద్ద బహిరంగ సభలు పెట్టి,కాపుల కాలం,డబ్బులు వృధా చేసే కన్నా ఇలా చేయటం మంచిదని భావించి ఈ విధంగా చేస్తున్నట్లు ఆయన తెలియ జేశారు.
ఈ కార్యక్రమంలో కాపు సంఘాల కోఆర్డినేటర్ కాపురత్న కె.వి.ఆర్ నాయుడు,పిఠాపురం నియోజవర్గ కాపు నాయకుడు తిరుమల శెట్టి మురళి శ్రీనివాస్, నిడదవోలు కాపు నాయకుడు పంతం వెంకటేష్ నాయుడు, గురజానాపల్లి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్యాల లాభాలకు కార్మికులను బలిస్తున్న చంద్రబాబు

**కార్మికులను దోచుకోవడంలో జనసేన, టిడిపి, వైస్సార్సీపీ మూడు పార్టీలకు ఒకే విధానమని- సిఐటియు విమర్శ**

**ఏరంగంలో పనిచేసే కార్మికుకైనా కనీసవేతనం 26 వేలు చెల్లించాలని నినాదాలు**

కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 10, ( రిపబ్లిక్ న్యూస్ ) రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన పది గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలని, నిర్బంధపు ఓవర్ డ్యూటీ చేయించడానికి మానుకోవాలని, భద్రత లేని రోజుల్లో శ్రామిక మహిళల చేత రాత్రిళ్ళు పనిచేయడం ఆపాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కోరుతూ సిఐటియు కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కంచెపు సత్తిరాజు, ఏపీ మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు మాట్లాడుతూ,చంద్రబాబు నాయుడి ఆలోచన మేరకు సంపద సృష్టి పెట్టుబడిదారులు చేస్తున్నప్పుడు, కార్మికుల పని గంటలు పెంచాల్సిన అవసరం ఎందుకొచ్చిందని, పగటి పూటే భద్రత లేని




సామాజిక పరిస్థితులలో రాత్రిళ్ళు పనిచేసే శ్రామిక మహిళల భద్రతకు ఎవరు భాధ్యత అని ప్రశ్నించారు. నిర్బంధంగా అధిక పనిగంటల పని చేయించడంవల్ల కార్మికుల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చుపుతుందని అనేక శాస్త్రీయ పరిశోధనలు తెలుపుతున్నాయని, సమిష్టి కుటుంబ జీవన విధానానికి కార్మికుడు దూరమయ్యి కుటుంబాలు విశ్చిన్నం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కార్మికవర్గంపై చంద్రబాబు చేస్తున్న యుద్ధమని, తక్షణం పెంచిన పనిగంటల ఉపసంహరించుకోకపోతే కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను సవరించి నేటికి 14 సంవత్సరాలు కావొస్తుందని, ఈ కాలంలో ఇంటి పన్నులు, కరెంటు చార్జీలు, పెట్రోల్ ధరలు, నిత్యవసర ధరలు పెంచుతూ కార్మికుల వేతనాలు మాత్రం పెంచకపోతే ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. తక్షణం ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను 26 వేలకు పెంచి రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొదట్లో వారానికి 5 రోజుల పనితో మొదలుపెట్టి, పనిచేసిన రోజులకే వేతనం చెల్లించేలా వెన్నుపోటు పొడుస్తారని కార్మికులు అప్రమత్తంగా ఉండాలన్నారు, కార్మికవర్గంపై జరుగుతున్న దాడికి పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించడమే అంతిమ పరిష్కార మార్గమని కార్మికులకు సూచించారు. జులై 9 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పెద్దఎత్తున కార్మికులు పాల్గొని డిమాండ్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, ఏ.పి.ఎం.ఎస్.ఆర్.య్ నాయకూలీజ్ శ్రీనివాస్, మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు అనపర్తి ఏడుకొండలు, ఏచూరి శంకర్, ఏ.శ్రీను, శానిటేషన్ యూనియన్ నాయకులు రవి, తలుపులమ్మ, రైస్ మిల్ యూనియన్ నాయకులు కర్రీ నాగేశ్వరరావు, టి రాణి తదితరులు పాల్గొన్నారు.

### ఎం.పి కేశినేని శివనాథ్(చిన్ని కార్యాలయంలో

# ఘనంగా ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదిన వేడుకలు...

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)** బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ చైర్మన్, హిందుపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. తెలుగు మహిళలు, టిడిపి నాయకులు, తెలుగు యువత విద్యార్థులు , కార్యకర్తలు ఆనందోత్సహాల మధ్య కేక్ కట్ చేసి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగు సినీ రంగంలో అగ్ర కథానాయకుడిగా రాణిస్తూ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ గా ఎంతో మంది పేద ప్రజలకు



మెరుగైన వైద్య సేవలందిస్తున్న కల్మషం లేని వ్యక్తి హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ అంటూ కొనియాడారు. బసవతారకం కేన్సర్ హాస్పిటల్ చైర్మన్‌గా అనేక మంది క్యాన్సర్ రోగులకు ప్రాణదానం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ , ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, విజయవాడ పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి చిట్టా నిర్మల, టిడిపి నాయకులు బొప్పన భవనకుమార్, వల్లభనేని నరసింహాచౌదరి, పేటెటి రాజమోహన్, కిలారి చంద్రశేఖర్,బొర్రా గాంధీ, మాదిగాని గురునాథం, కాకు మల్లిఖార్జునరావు, సంకె విశ్వనాథం, పరిశపోగు రాజేష్, ఎమ్.డి. ఇర్ఫాన్, అబీద్ హుస్సెన్,, తెలుగు మహిళ నేతలు రాయి రంగమ్మ, వీరపనేని అరుణ, ఎస్.సున్నాబి, మొకరు రంగ మహాలక్ష్మీ, ఎస్.అమీనా, జి.పందు, ఎస్.కె.ఫాతిమా, గౌరి, శైలు, ఎస్.కె.రమీజా, కె.స్రవంతి, మాదాల రాజ్యలక్ష్మీ, మాదాల సత్య లతో పాటు తెలుగు యువత విద్యార్థులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహిళలపై అఘాయిత్యాలు అరికట్టడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం కి**
**నిరసనగా చిత్తూర్ ysr పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో**

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 10 జూన్ ( రిపబ్లిక్ న్యూస్ ):** ఈ రోజు మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు పిలుపు మేరకు చిత్తూరు ఇంచార్జ్ శ్రీ విజయానందరెడ్డి గారి ఆదేశాలమేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలంలో మహిళల పై అఘాయిత్యాలు, అత్యాచారాలు, హత్యాలను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందినందుకు నిరసనగా %ysr% పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో దర్గా కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపే కార్యక్రమంలో జిల్లా మరియు నియోజకవర్గానికి చెందిన నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు

# నిత్య యోగాతో నవ జీవిత యోగం

### - ప్రతి ఒక్కరికీ యోగాను చేరువచేసేందుకు థీమ్‌యోగా - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ








**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)**

నిత్య యోగాతో జీవితంలో నూతన ఉత్తేజం వెల్లివిరుస్తుందని, సమాజంలో ప్రతిఒక్కరికీ యోగాను చేరువచేసేందుకు థీమ్ యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.
మంగళవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, ఆయుష్ శాఖ, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన థీమ్ యోగా కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీశ హాజరయ్యారు. ఉపాధి హామీ శ్రామికులతో పాటు విశ్రాంత పోలీసు అధికారులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వర్గం ప్రజలకు యోగాపై అవగాహన కల్పించేందుకు థీమ్ యోగా నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా మంగళవారం ఉపాధి హామీ పథకం శ్రామికులతో పాటు విశ్రాంత పోలీసు అధికారులతో కలిసి యోగాసనాల అభ్యసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, ఆసోసియేషన్ ఆఫ్ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అధ్యక్షులు ఏఎస్ఎన్ రెడ్డి కార్యదర్శి డా. పి.హరికృష్ణ, కోశాధికారి డి.రాజారావు, లయన్స్ క్లబ్, సిద్దార్థ కళాశాల యోగా శిక్షణ కేంద్రం సభ్యులు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఆయుష్ అధికారి డా. రామత్లేహి తదితరులు పాల్గొన్నారు.

### సినీ నటులు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు

# ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి,**
**జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)**



హిందూపూర్ శాసనసభ్యులు, పద్మభూషణ్, నందమూరి నటసింహం బాలకృష్ణ కి 65 వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన తెదేపా నేతలు. బాలయ్య బాబు పుట్టినరోజు వేడుకలలో భాగంగా నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య వారి కార్యాలయం నందు మంగళవారం నాడు కేకు ను కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు తెలుగు తమ్ముళ్లు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి మరియు తెదేపా నేతలు, కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ**
**ప్రతినిధి, జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)**






యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ – ఫ్లోటింగ్ యోగా కార్యక్రమాన్ని సమష్టి కృషితో, సమన్వయం తో విజయవంతం చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక యోగాంధ్ర–2025 లో భాగంగా ఈ నెల 11వ తేదీన బెరం పార్కు వద్ద యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ – ఫ్లోటింగ్ యోగాతో ప్రపంచ రికార్డును సొంతం చేసుకునేలా మెగా ఈవెంట్ నిర్వహించ నున్న నేపథ్యంలో మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ బెరం పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున యోగా ఔత్సాహికులు హాజరుకానున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా భద్రత, ఇతర ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. బారికేడింగ్, సీటింగ్ తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్, ప్రాంగణ అలంకరణ తదితరాలకు అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రతిఒక్కరూ సమన్వయంతో పని చేసినప్పుడే మెగా ఈవెంట్ ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతమవుతుందన్నారు. ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు కూడా కార్యక్రమంలో భాగస్వాములవుతాయని వివరించారు. అవసరమైనన్ని లైఫ్ జాకెట్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో తరుణ్ కాకాణి, ఆయుష్ అధికారులు డా. రామత్లేహి, డా. వి.రాణి, డా. రత్నప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పిడుగు హరి ప్రసాద్ కి**

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తంబళ్ళ పల్లి రమాదేవి.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యవహారాల కార్యదర్శి, శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పిడుగు హరి ప్రసాద్ జన్మదినం సందర్భంగా గురువారం , గుంటూరు జిల్లా, మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయం నందు పిడుగు హరి ప్రసాద్ వారికి జనసేన నాయకులతో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి.ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ జనసేన నాయకులు తోట సాయి, కొట్టె బద్రి, నరసింహారావు పాలెం గ్రామ అధ్యక్షులు బోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ పిడుగు హరి ప్రసాద్ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామినేని ఉదయభాను.



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)**
జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్య మంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ రాజకీయ సెక్రెటరీ, శాసన మండలి ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ పిడుగు హరి ప్రసాద్ జన్మదినం సందర్భంగా గురువారం, గుంటూరు జిల్లా, మంగళగిరి లోని జనసేన పార్టీ కార్యాలయం నందు పిడుగు హరి ప్రసాద్ వారిని జనసేన నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, %హ్రా××జ% డైరెక్టర్ మండలి రాజేష్, గన్నవరం మార్కెట్ యార్డు చైర్మన్ గరికపాటి శివశంకర్, సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బోలియశెట్టి శ్రీకాంత్, జనసేన నాయకులు మంటాడ విజయ్ కుమార్, డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, గాదిరెడ్డి అమ్ములు, మద్దిల రామకృష్ణ, కొండవీటి ఈశ్వర రావు, పల్లి దుర్గా ప్రసాద్, చెన్నకేశవ సత్యం, సమతం సత్తిబాబు, రుద్ర శేఖర్ నాయుడు, దామకొండ అశోక్, కోన రాకేష్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాల పరిధిలో దివ్యాంగులు, వయోవృద్ధుల గుర్తింపు శిబిరాలు నిర్వహించాలి

**పలు అభివృద్ధి పనులకు పునాదిరాయి వేసే కార్యక్రమాలు చేపట్టాలి -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**







**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్ ):** కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి మంగళవారం సాయంత్రం కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ఏ ఎల్ ఐ ఎమ్ సి ఓ పంచాయతీ సెక్టార్, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా, నియోజకవర్గ, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము.. విభిన్న ప్రతిభావంతుల, హిజ్రా మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి సౌజన్యంతో కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ఏ ఎల్ ఐ ఎమ్ సి ఓ (%ూూ×వీజూ%) కాన్పూర్ వారు దివ్యాంగులు , వయోవృద్ధుల కొరకు సహాయ పరికరాల గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఈనెల 12వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జిల్లాలోని ఆయా నియోజకవర్గాల పరిధిలో దివ్యాంగులు మరియు వయోవృద్ధుల అసెస్మెంట్ , గుర్తింపు శిబిరాలు నిర్వహించడం జరుగుతోందని, ఈ విషయమై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు. ఈ గుర్తింపు శిబిరాలను అర్హత , అవసరత కలిగిన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈనెల 12వ తేదీకి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా 11వ తేదీన వివిధ శాఖల పరిధిలో పలు అభివృద్ధి పనులకు పునాదిరాయి వేసే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ విషయమై నియోజకవర్గ ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రజాప్రతినిధులకు తెలియజేసి అభివృద్ధి పనులను ప్రారంభించాలన్నారు. ఇందుకు సంబంధించి అభివృద్ధి పనుల జాబితా తయారు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 12వ తేదీ సాయంత్రం 5 నుంచి 8:30 వరకు అమరావతిలో ఒక కార్యక్రమం ఉంటుందని, ఇందుకు సంబంధించి మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లకు తెలియజేసి వారు కార్యక్రమంలో పాల్గొనేలా అధికారికంగా పిలవాలన్నారు. రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు అన్ని విధాల సిద్ధంగా ఉండాలన్నారు. పంచాయతీ సెక్టార్ కి సంబంధించి 6వ నేషనల్ వాటర్ అవార్డుకు జిల్లా నుంచి దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. ఈ అవార్డుకు సంబంధించి సౌత్ లో అనంతపురం జిల్లా షార్ట్ లిస్ట్ అయిందని, వచ్చే గురు, శు క్రవారాల్లో కేంద్ర బృందం జిల్లా పర్యటనకు వస్తోందన్నారు. నేషనల్ వాటర్ అవార్డుకు సంబంధించి నివేదికలో పొందుపరిచిన కార్యక్రమాలు మళ్లీ తనిఖీ చేయడం జరుగుతుందని, జిల్లాలో 2023-24, 2024-25, 2025-26 సంవత్సరాలలో చేసిన పనులకు సంబంధించిన జియో కోఆర్డినేట్స్, ఫోటోలు, నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. కేంద్ర బృందం టూర్ షెడ్యూల్ అందజేయడం జరుగుతుందని, అన్ని వివరాలు సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ కింద చేపట్టిన పనుల పూర్తిగా సంబంధించి వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సంబంధించి అవగాహన, సర్వే పూర్తి స్థాయిలో చేపట్టాలన్నారు. యోగాంధ్రకు సంబంధించిన కాంపిటీషన్స్ నిర్వహణలో మరింత పురోగతి తీసుకురావాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డ్వామా పిడి సలీం బాషా, డిపిఓ నాగరాజు నాయుడు, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రామసముద్రం పోలీస్ స్టేషన్ ను ముట్టడించిన ఎగువ బోయినపల్లి గ్రామస్థులు

**యస్.ఐ. స్టేషన్ లోపల ఉంచి బీగాలు వేసుకున్న పోలీసులు .**





**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) జూన్ 10** రామసముద్రం లోమంగళవారం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. గత ఇరవై రోజుల క్రితం ఎగువ బోయినపల్లి, శ్రీరాముల పల్లి గ్రామస్తుల ప్రేమ వివాహం కు సహరించారని వివాదం. స్థానిక ఎమ్మెల్యే , పోలీసులు సమస్యపై పంచాయతీ ...సమస్య కొలిక్కి రాకపోవడంతో మూడు రోజుల క్రితం ఇరు గ్రామస్థుల వద్ద బైండోవర్ రాయించుకొన్న రామసముద్రం పోలీసులు .సాయంత్రం పోలీస్ స్టేషన్ నుండీ తిరిగి వెళ్లే క్రమం లో కర్రలతో కొట్టుకొన్న రెండు గ్రామస్తుల ప్రజలు,ఇరువర్గాలకు గాయాలు రెండు కేసులు నమోదు చేసారు. యస్ ఐ ఒక ఊరి పక్షం ప్రక్కనే పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహించిన ఎగువ బోయనపల్లి గ్రామస్తులు..రామసముద్రం పోలీసులు టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టారని మంగళవారం పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. టీడీపీ మాజీ సర్పంచ్, కుటుంబ సభ్యులపై వైసీపీ నాయకులు దాడిచేస్తే ఎస్సై రవికుమార్ వైసీపీకి సపోర్టుగా కౌంటర్ కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఎస్సైతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

## కుప్పంలో నకిలీ వైద్యుడు ఏ ఆర్ హాస్పిటల్ ప్రాణాలతో చలగాటాలు

కుప్పం (రిపబ్లిక్ న్యూస్) జూన్ 10

ప్యాలెస్ రోడ్డులోని %ూ=% ఆసుపత్రి లో కడపిడి వికాస్ మర్మత్, డీఎస్పీ పార్థసారథి ఆకస్మిక తనిఖీలు

ఆస్పత్రిలో వైద్యం చేస్తున్న అరుణ్ అనంత్ నకిలీ డాక్టర్ గా గుర్తించిన అధికారులు

ఆసుపత్రిని సీజ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్న కడ పిడి వికాస్ మర్మత్

ఆసుపత్రికి తాళాలు వేసిన పోలీసులు



## ఎంపీడీవో కార్యాలయం లో సాధారణ సర్వసభ్య సమావేశం లో పాల్గొన్న ఎంఎమ్మెల్యే షాజహాన్ బాషా






**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్)జూన్ 10** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంమ్మెల్యే సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రత్యేక అధికారులు,టీడీపీ నాయకులు పాల్గొని గ్రామాలలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు గత మూడునెలల్లో జరిగిన ప్రగతి నివేదికను చదివి వినిపించారు. వైద్య సేవలు, రెవెన్యూ సమస్యలు, విద్యుత్, త్రాగునీరు,సిసి రోడ్ల నిర్మాణం గురించి అడిగి తెలుసుకున్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,తదితర అంశాలపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే సర్వ సభ్య సమావేశం లో తెలియ పరచవచ్చు అన్నారు. అధికారులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో పాటు టిడిపి నాయకులు,ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు

## దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం

**ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**



**అనంతపురం, జూన్ 10 ( రిపబ్లిక్ న్యూస్ ):** స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ రైతులు పేదలు యువకులు, మహిళలను అందరిని భాగస్వాములు చేస్తూ ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో ఆర్థిక ప్రగతి సాధించడంలో తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ 11 సంవత్సరాల పాలన భారతదేశ చరిత్ర పుటల్లో సువర్ణక్షరాలతో లిఖించబడుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఒక సువర్ణ యుగంగా అభియోగించబడుతుందన్నారు. అభివృద్ధికి సంక్షేమానికి అంతటి అభివృద్ధి దేశంలో సాగింది నరేంద్ర మోడీ కొత్త కొత్త ఆవిష్కరణలు ఐడియాలు ఈ దేశాన్ని అన్ని రంగాల్లో తీసుకురావడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ దేశంలో ఎక్కడ చూసినా భారతదేశ నిరంతరం అభివృద్ధి చెందుతున్న దేశంగా పరిగణించబడుతోంది కానీ అభివృద్ధి చెందుతున్న దేశంగా చేయాలని గత ప్రభుత్వాలు చేయలేదన్నారు. ఒక దివాలా తీసిన ఆర్థిక వ్యవస్థని ఒక విప్లమాత్మకంగా ఈ దేశ రూపురేఖలను మార్చి సమాజంలోని అన్ని వర్గాలకి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందేలా ప్రధాన మంత్రి చేయడం జరిగిందన్నారు ఈ 11 సంవత్సరాల లో స్పందించు బాధ్యతగా వ్యవహరించు జవాబుదారితనంతో ఉండు పనితీరు మెరుగుపరుచుకో మార్పు తీసుకురా అనే దిశగా ఇవాళ పరిపాలన సాగిందన్నారు. 2014 ముందు అవినీతి స్కాములు వందల్లో ఉన్నాయని వాటిని గూగుల్ లో చూడాలన్నారు. 12 లక్షల కోట్లు యూపీఏ అవినీతి జరిగిందన్నారు 11 సంవత్సరాలుగా అవినీతి అనేది లేకుండా ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అవినీతి జరుగుతుంటే టెక్నాలజీ మాధ్యమంగా డైరెక్ట్ బెనిఫిట్ ని నేరుగా వారి అకౌంట్లోకి తీసుకొచ్చే ప్రక్రియ చేపట్టడం వల్ల 44 లక్షల కోట్ల ఇవాళ డిపిటీ ద్వారా అవినీతిని అరికట్టగలిగామన్నారు. దళారుల జేబుల్లోకి వెళ్లకుండా లబ్ధిదారులకు చేరేలాగా ఉన్నాయన్నారు. ఆరోగ్యం మీద ఖర్చు పెట్టే దయనీయ పరిస్థితుల్లో ప్రజలు ఉండే వాళ్ళు వాటిని దృష్టిలో పెట్టుకుని ఆయుష్మాన్ భారత్ లాంటి ఒక కార్యక్రమాన్ని తీసుకొచ్చి 55 కోట్లు ప్రజలకి ఉచితంగా ఐదు లక్షల దాకా వైద్యం అందిస్తామన్నారు. తద్వారా లక్షా నలభై వేల కోట్లు ఇవాళ ప్రజలకి అవుట్ ఆఫ్ ప్యాకెట్ ఎక్స్పెండేచర్ తగ్గించి ప్రభుత్వమే ఖర్చు భరించే దిశగా నిర్ణయాలు తీసుకున్నామరు. మేక్ ఇన్ ఇండియా మీద ఒక ప్రత్యేక దృష్టి పెట్టి ఇవాళ ప్రపంచం నుంచి దిగుమతి చేసుకొనే దిశగా ఉంటే ఇవాళ ఎగుమతులు చేసే దిశగా కూడా మనం ప్రయత్నం చేస్తున్నాం. దాని ద్వారా దాదాపు 680 బిలియన్ డాలర్ల ఎగుమతులు ఏటా చేస్తున్నామంటే ఏ రకంగా మనం అభివృద్ధిని సాధించాము. ఆహార ధాన్యపు ఉత్పత్తుల ఎగుమతులు కూడా దాదాపు 50 బిలియన్ డాలర్ల నుంచి 77 బిలియన్ డాలర్ల వరకు చేరింది. 11 శాతం ద్రవయోల్బణం నుంచి 4.4 శాతం అభివృద్ధి రేటులో దేశ ఆర్థిక వ్యవస్థను పగ్గాలు చేపట్టిన నరేంద్ర మోడీ కొద్ది కాలంలో పరిస్థితుల్లోనూ మార్పు తీసుకొచ్చారన్నారు.

## ఎరువుల అంతిమ నిల్వలను ఈ- పోస్ మెషిన్ లలో

# తాజాగా ఎప్పటి కప్పుడు సరిచూసుకోండి

**- డిల్లీ రావు ఐఏఎస్ వ్యవసాయ సంచాలకులు**





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 10 (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర సంవత్సర సరాసరి ఎరువుల వినియోగం 16 లక్షల టన్నులలో కనీసం 4 లక్షల టన్నుల ఎరువుల వినియోగంను (25 శాతం మేర) తగ్గించాలి అని ఆదేశించిన గౌరవ ముఖ్యమంత్రి.తగ్గించిన ఎరువుల సబ్సిడీ మొత్తం విలువలో 50 శాతం ను కేంద్ర పథకం పీఎం ప్రనామ్ ద్వారా పొందే అవకాశం - వాటి ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించే అవకాశం .10 జూన్ 2025 న రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు కార్యాలయంలో ఎరువుల సరఫరా - పంపిణీ పై జరిగిన విస్తృత సమావేశం - చర్చ జరిగింది.పాల్గొన్న ఎరువుల కంపెనీల రాష్ట్ర మార్కెటింగ్ మేనేజర్లు , మార్క్ ఫెడ్ అధికారులు , హోల్ సేల్ మరియు రిటైల్ వ్యాపారుల సంఘ ప్రతినిధులునానో సాంకేతిక ఎరువుల వినియోగం పెంచాలి. రైతులతో ప్రత్యక్ష వ్యాపార సంబంధం ఉన్న రిటైల్ వ్యాపారులను అత్యంత పరిగణనలోనికి తీసుకొని కంపెనీలు, హోల్ సేల్ వ్యాపారులు వారి కొనుగోలుపై కొన్ని రకాల ఉత్పత్తులను లింక్ పెడితే కటిన చర్యలు తీసుకుంటాం.

ఈ సమావేశం లో డిల్లీ రావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో వ్యాపారులు ఎరువుల అమ్మకాలలో ఈ పోస్ మెషిన్ లలో నిజ సమయ స్టాక్ రసీదు విధానం పాటించాలని ,తద్వారా రాష్ట్రములో అందుబాటులో ఉన్న ఎరువులను బేరీజు వేసుకుని కావలసిన ఎరువులను కేంద్ర ప్రభుత్వమును అడగటానికి అవకాశం ఉంటుందని, అలా కాకుండా ఎప్పటికప్పుడు సరిచూసుకోకుండా నిల్వలు ఎక్కువగా ఉండటం ద్వారా ఎరువుల కేటాయింపులలో కోతలు పెడుతున్నారని చెప్పారు .

ఖరీఫ్ సీజన్ వరి నాట్లు మరికొద్ది రోజులలో మొదలు అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో తయారీ దారులు ఎక్కువ మొత్తంలో డి ఏ పి ఎరువులను అందించాలని , తద్వారా యూరియా వినియోగం కొంతమేర తగ్గే అవకాశం ఉందని తెలియ చేసారు . నానో ఎరువుల వినియోగం పై మాట్లాడుతూ వరిపంట పిలకలు తొడిగే దశలో, కంకులు పాలు పోసుకునే దశలో నానో యూరియా, డి ఏ పి లను రసాయనిక ఎరువులకు ముఖ్యముగా యూరియా కు బదులుగా వాడాలని చెప్పరు. రాష్ట్రములో ఈ విధానం పై నమ్మకం కల్పించే దిశగా 268 క్షేత్ర స్థాయి ప్రదేశాల్లో నానో ఎరువుల వినియోగం, దిగుబడుల ప్రభావం పై ప్రదర్శన క్షేత్రములను ఖరీఫ్ సీజన్లో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నానో ఎరువుల వినియోగం పై రైతులకు ఎరువుల సరఫరా దారులు, వ్యాపారులు మరింత ప్రచారం చేయాలని కోరారు. ఎరువుల అమ్మకం ధరల విషయంలో ఎటువంటి అక్రమాలకు పాల్పడితే కటిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లైసెన్సులు రద్దు చేస్తామని తెలిపారు.రిటైల్ వ్యాపారుల మాట్లాడుతూ కంపెనీలు ఎరువులను ఎఫ్ ఓ యల్ విధానము ద్వారా సరుకును రిటైల్ కేంద్రాలకు సరఫరా చేయాలని కోరారు . సంయుక్త సంచాలకులు కృపదాస్ రైలు రేకుల ద్వారా ఎరువుల సరఫరా కదలికను తెలుసుకునే ట్రాకింగ్ చేసే విధానాన్ని అజైల్ యాప్ ను వివరించారు

ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ వి శ్రీధర్ , డి డి వెంకటేశ్వర్ రావు , ఊర్మిళ , మార్క్ ఫెడ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు . ఎరువుల వ్యాపారుల సంఘం నుండి నాగిరెడ్డి , శివాజీ , విజయకుమార్ , లక్ష్మణ రావు పాల్గొన్నారు .